ప్రభాత
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 12 సెప్టెంబర్ 2025





## ఉల్లి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్..

**కడప కలెక్టరేట్, సెప్టెంబర్ 11 : ప్రభాతవార్త**

జిల్లాలో మార్క్ ఫెడ్ ద్వారా ఇప్పటికే ప్రారంభమైన.. మైదుకూరు, కమలాపురం ఉల్లి కొనుగోలు కేంద్రాలను ఆయా ప్రాంత ఉల్లి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రైతుల నుండి ప్రభుత్వం చేపడుతున్న ఉల్లి కొనుగోలు ప్రక్రియపై.. జిల్లా ఇంచార్జి కలెక్టరు, జేసీ అదితి సింగ్ సంబంధిత ఉద్యాన, మార్క్ ఫెడ్ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టరు మాట్లాడుతూ.. ఒక క్వింటాల్ ఉల్లి ధర రూ.1200 / ప్రకారం, క్రాప్ నమోదు చేసుకున్న రైతుల నుండి మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం ఉల్లి పంటను కొనుగోలు చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలోని మైదుకూరు, కమలాపురం నియోజకవర్గ కేంద్రాల్లోని మార్కెట్ యార్డుల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉల్లి కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే కొనుగోలు ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలోని ఉల్లి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, నాణ్యతను పరిగణలోకి తీసుకుని ఈ కొనుగోలు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జేసీ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ఉల్లిపంట పండించిన ప్రతి రైతు సద్వినియోగం చేసుకునేలా అధికారులు అవగాహన పెంచాలన్నారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవి చంద్ర బాబు, జిల్లా మార్క్ ఫెడ్ అధికారి పరిమళ జ్యోతి, మార్కెటింగ్ ఎడి ఆజాద్ వలి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు చిన్నారి ఎంపిక

**పులివెందుల, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**




రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు పులివెందుల పట్టణంలోని విద్యాధరీ చిన్నారి దీపిక ఎంపిక అయింది. ఈ నెల 10వ తేదీన తేదీన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ (ఎస్జియఫ్) ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటి పోటీలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించింది. వైయస్సార్ ఉమ్మడి కడప జిల్లాలో జరిగిన అండర్ 14 విభాగంలో విద్యాదరి చిన్నారి దీపిక ప్రథమ స్థానం సాధించి విన్నర్‌గా నిలిచి స్టేట్ గేమ్స్‌కు సెలెక్ట్ పులివెందులలోని శ్రీ విద్యాధరి స్కూల్ నందు ఆరవ తరగతి చదువుతూ కరాటే గేమ్స్‌కు ఎంపిక అయింది. రాష్ట్ర స్థాయి కరాటీ పోటీలకు దీపిక ఎంపిక కావడం పట్ల విద్యాధరి స్కూల్ సీఈఓ భాను ప్రకాష్ మరియు కరస్పాండెంట్ నాగరాజు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జాకీర్ హుస్సేన్. కరాటే కోచ్ బి. శ్రీనివాసరావు మరియు పాఠశాల అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. దీపిక అమ్మ లింగాల మండలంలోని వెలిదండ్ల స్కూల్ నందు హిందీ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తుండగా తండ్రి విశాఖపట్నంలోని గ్రేహౌండ్స్ పోలీస్ సంస్థ నందు పనిచేయుచున్నారు. దీపిక విజయం సాధించడం పట్ల తల్లిదండ్రులు మరియు వారి బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తాం

### రాయచోటిలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ కు శంకుస్థాపన... మంత్రులు సత్యకుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి


విజయ సంకేతం చూపిస్తున్న మంత్రి మండిపల్లి


శిలాఫలకం ప్రారంభిస్తున్న మంత్రులు


పూజలు నిర్వహిస్తున్న మంత్రులు

**రాయచోటి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వంలో ప్రజలు మెరుగైన వైద్యం అందించాలననే లక్ష్యంతో ప్రజలకు నాణ్యతతో కూడిన సౌకర్యవంతమైన వైద్యాన్ని అందిస్తామని ఆరోగ్య వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు అన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ కు మంత్రులు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా వారికి హాస్పిటల్ సిబ్బంది, ఆసుపత్రి కమిటీ చైర్మన్, కూటమి నాయకులు, నియోజకవర్గ ప్రజలు మంత్రులకు స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఆసుపత్రి ఆవరణం నందు ఆరోగ్య , వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ కు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నందు రెండు నూతన అంబులెన్స్ లను మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రులు సందర్శించి రోగులకు అవసరమైన మందులను అందించాలని డాక్టర్లకు ఆదేశించారు. అనంతరం మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ కు భూమి పూజ చేయడం రాయచోటికి శుభదినంగా చెప్పుకొచ్చారు. గత 40 సంవత్సరాల నుంచి 100 పడకల ఆసుపత్రి అయ్యేందుకు 35 సంవత్సరాలు పట్టింది. కూటమి ప్రభుత్వంలో 14 నెలలకే హామీ పడకల క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా భూమి పూజ చేయడం ఆనందంగా ఉందన్నారు. రోజురోజుకు రాయచోటి అభివృద్ధి చెందుతుందని సుమారుగా ప్రతినిధి మండలాలకు మెరుగైన చికిత్స అందించే విధంగా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు యూనిట్లు మంజూరు మంత్రి చొరవతో రాయచోటికి ఒక యూనిట్ ను తీసుకురావడం జరిగిందన్నారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతి, కడప లాంటి ప్రాంతాలకు వెళ్లకుండా రాయచోటిలోనే నాణ్యమైన వైద్యం పొందేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. 24 కోట్లు తో నిర్మించి సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. వచ్చే ఏడాదికి అన్ని పనులు పూర్తిచేసుకుని అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ బాబు సహకారంతో రాయచోటి నియోజకవర్గంలోఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి మెరుగైన సౌకర్యాలు వైద్యాన్ని అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం వైద ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రజలందరికీ అన్యమైన వైద్యం అందించాలని సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సరైన చికిత్స అందకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని రాష్ట్రంలో ఎక్కడ వినపడకూడదని, వైద్య ఆరోగ్యశాఖలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. అధికారులు పసుపత్రి సిబ్బంది, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాయచోటి మరియు లక్కిరెడ్డిపల్లె

## మార్కెట్ యార్డు చైర్మన్ల ప్రమాణస్వీకారం


మంత్రుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న ఎస్ఎండి షఫీ నాయక్

**రాయచోటి, లక్కిరెడ్డిపల్లి; సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బోరెడ్డి రాంప్రసాద్‌రెడ్డి గురువారం ప్రమాణ స్వీకరాం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ అభివృద్ధికి తనవంతు సహాయసహకారాలు అందిస్తానని, మార్కెట్‌ను అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. క్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎస్ఎండి సిటీ నాయక్ గురువారం రాయచోటి మార్కెట్ యార్డులో మంత్రులు సత్య కుమార్ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అంతే కాకుండా లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డును అభివృద్ధి బాటలో నడిపించి యార్డు నందు ప్రతి వారం పశువుల కూరగాయల సంత ఏర్పాటు చేసి మార్కెట్ యార్డ్ అభివృద్ధి తోడ్పడుతామన్నారు మార్కెట్ యార్డు చైర్మన్గా ఎంపిక చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మదన్మోహన్ లక్కిరెడ్డిపల్లి నుంచి వేల సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


మంత్రుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న బోరెడ్డి రాంప్రసాద్‌రెడ్డి

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**రాయచోటి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

గురువారం రోజు సాయంత్రం రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో అనారోగ్య బాధితులు వాళ్ల యొక్క ఆసుపత్రి ఖర్చులకు గాను ఎంతో ఖర్చు చేసి నీసహాయ స్థితిలో ఉండగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు మంజూరవుగా రాయచోటి నియోజకవర్గం నుండి 50 మంది లబ్ధిదారులకు 27.18 లక్షల రూపాయల చెక్కులను బాధితులకు అందజేయడం జరిగింది. అలాగే ఇద్దరు బాధితులకు రూ. 8.00 లక్షలు చెక్కులు అందించడం జరిగింది... ఈ సందర్భంగా బాధితులు సీఎం చంద్రబాబుకి మంత్రి రాంప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళను కొండపై నుంచి తోసి చంపేందుకు ప్రయత్నం

### ఐదు లక్షల విలువైన బంగారు నగలు దోపిడీ

**రాజంపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవా ర్త**



అటవీ ప్రాంతంలో ఉన్న పొలం వద్దకు పిలుచుకుపోయి మహిళను కొండపై నుండి తోసి చంపేందుకు ప్రయత్నం చేయడం కాకుండా ఐదు లక్షలు విలువైన నగలను దోచుకున్న అగంతకుడి ఉదంతం ఇది. చావు బతుకులతో ఉన్న మహిళను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివరాలలోకి వెళితే.. పుల్లంపేట మండలం వత్తలూరు వడ్డిపల్లికి చెందిన ఏరుకాలవ చిన్నయ్య భార్య రమాదేవి రాజంపేటలోని నలంద స్కూలు వద్ద నివాసం ఉంటున్న తన కూతురు వద్ద నివసిస్తోంది.. రమాదేవికి పెనగలూరు మండలం ఇండ్లూరు గ్రామానికి చెందిన శీను భార్య లక్ష్మి కి కొంత నగదు అప్పుగా ఇచ్చింది.. ఈ అప్పును వసూలు చేసేందుకు వారం రోజుల క్రితం రమాదేవి ఇండ్లూరు కు వెళ్లేందుకు బెస్తపల్లి వద్ద బస్సు కోసం ఎదురుచూస్తోంది.. ఇదే సమయంలో ఒక అజ్ఞాత వ్యక్తి ఎక్కడికి వెళ్లాలి పెద్దమ్మ అని రమాదేవిని అడిగాడు. ఇండ్లూరికి వెళ్లాలనీ చెప్పింది. తాను కూడా అక్కడికి వెళుతున్నాను, ఇప్పుడు ఆటోలు రావు నా బైక్ లో ఎక్కు తీసుకెళ్తానని కోరాడు.. నేను రాను అన్నప్పటికీ మంచిగా మాట్లాడి బైకులో ఎక్కించుకుని ఇండ్లూరులోని లక్ష్మీ ఇంటికి తీసుకెళ్లాడు.. అక్కడ లక్ష్మీ లేకపోవడంతో లక్ష్మికి రమాదేవి ఫోన్ చేసింది.. లక్ష్మి ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో అజ్ఞాత వ్యక్తి లక్ష్మి కి ఫోన్ చేశాడు.. లక్ష్మి ఫోన్ లిఫ్ట్ చేయడంతో మాట్లాడి రమాదేవికి ఫోన్ ఇప్పించి మాట్లాడించాడు. లక్ష్మికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు నాకు బాగా తెలుసు అని అజ్ఞాత వ్యక్తి రమాదేవికి తెలిపాడు. లక్ష్మి లేకపోవడంతో రమాదేవి రాజంపేటకు వచ్చేందుకు బయలుదేరింది. అప్పుడు అజ్ఞాత వ్యక్తి తాను వచ్చిన పని కూడా కాలేదని ,నేను కూడా రాజంపేటకు పోతున్నాను పెద్దమ్మ.. నిన్ను మీ ఇంటి దగ్గరికి తీసుకెళ్లి దింపుతాననీ నమ్మబలికాడు. రమాదేవి నేను రాను అని చెప్పడంతో మా నాన్న రిటైర్డ్ ఎస్ఐ,నేను ఫారెస్ట్ లో బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్నాను.. నీకు ఏ్న భయం లేదు రమ్మని పిలిచాడు..అతని మాటలను నమ్మిన రమాదేవి అతని బైక్ ఎక్కి రాజంపేటలోని తన కూతురి ఇంటి వద్దకు వచ్చింది. అప్పుడు అజ్ఞాత వ్యక్తి పొలం ఉండే వారు ఎవరైనా ఉంటే చెప్పు పెద్దమ్మ.. ఒక రూపాయి ఖర్చు లేకుండా నేను 5 లక్షలు పైన లోన్ ఇప్పిస్తాను అని నమ్మ బలికాడు..మా పొలం ఉంది అని రమాదేవి చెప్పడంతో అయితే నీకు నేను లోను పెట్టిస్తాను పెద్దమ్మ.. నీ సెల్ నెంబర్ ఇవ్వమని అడిగి తీసుకున్నాడు... 3 రోజుల క్రితం రమాదేవి కూతురు ఇంటి వద్దకు అజ్ఞాతవాసి వస్తే రమాదేవి కూతురు అజ్ఞాత వ్యక్తిని ఇంట్లోకి రానివ్వలేదు.. తిరిగి బుధవారం రమాదేవికి ఫోన్ చేసి పొలం చూపించమని అజ్ఞాత వ్యక్తి అడిగాడు. వత్తలూరు గ్రామంలోని మల్లెంవారి పల్లి వద్దనున్న తమ పొలం వద్దకు రమాదేవి అజ్ఞాత వ్యక్తిని తీసుకు వెళ్ళింది. పొలం చూడాలి కొండ మీదికి వెళ్దామని కోరడం తో కొండమీదికి వెళ్ళింది.. పొలం చూసే సమయంలో అజ్ఞాతవ్యక్తి రమాదేవిని కొండపై నుంచి కిందికి తోసి వేశాడు. తీవ్ర గాయాల పాలైన రమాదేవి బోరున విలపిస్తుండటంతో అజ్ఞాత వ్యక్తి రమాదేవి పై రాళ్లతో అంతం చేసేందుకు ప్రయత్నించాడు. ఈ సంఘటనలో రమాదేవికి తల పైన, చేతుల పైన, నడుము పైన, కాళ్ళ పైన తీవ్ర గాయాలయ్యాయి.. రమాదేవి లేవలేని స్థితిలో ఉండటంతో ఆమె మెడలో ఉన్న ఐదు లక్షల విలువైన 3 తులాల సరుడు, ఒకటిన్నర తులం కమ్మలు లాక్కుని వెళ్ళాడు. రమాదేవి కూతురు వారి బంధువులకు తెలపడంతో వారు రమాదేవిని తీసుకొని ఏఎస్పి కార్యాలయం వద్దకు వెళ్లి జరిగిన సంఘటనను వివరించారు.. అక్కడ విధులలో ఉన్నవారు పుల్లంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవలసిందిగా సూచించారు. పుల్లం పేట పోలీసుల సూచన మేరకు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చారు. రమాదేవి ప్రస్తుతం తిరుపతి లోని అమర హాస్పిటల్ చికిత్స పొందుతోంది.

## అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా నిశాంత్ కుమార్

### ప్రజలకు సేవలందించేందుకే ప్రాధాన్యత

### ప్రధానమంత్రి నుంచి అవార్డు కూడా అందుకున్న ఐఏఎస్


నిశాంత్ కుమార్


చిన్నారుల పరిస్థితిపై ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తున్న దృశ్యం

**రాజంపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా కలెక్టర్గా 2014 బ్యాచ్ కి చెందిన నిశాంత్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పనిచేస్తున్న శ్రీధర్ చామకూరికి ఇంకా ఎక్కడ పోస్టింగ్ ఇవ్వలేదు. 2014 బ్యాచ్ కు చెందిన నిశాంత్ కుమార్ ఆంధ్రప్రదేశ్ కేడర్ కు కేటాయించారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలకు ప్రజలకు సేవలు నుంచే విషయంలో నిశాంత్ కుమార్ ఎక్కువ ప్రాధాన్యత చూపినట్లు ఆయన ట్రాక్ రికార్డు చూస్తే తెలుస్తోంది. పశ్చిమ గోదావరి జిల్లాలో ట్రైనీ కలెక్టర్గా ఆయన తన సర్వీసును 2014 లో సర్వీసును ప్రారంభించారు. తిరుపతి సబ్ కలెక్టర్గా గా మొదటి పోస్టింగ్ ప్రారంభించారు. ఆ తర్వాత రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ గా పని చేశారు. అనంతరం అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ గా పని చేశారు. ఆ తర్వాత గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్గా పనిచేశారు. పదవీకాలంలో జిన్నా టవర్ వివాదం వంటి సమస్యలను పరిష్కరించడం ద్వారా వివాదరహిత ఐఏఎస్ గా పేరు తెచ్చుకున్నారు. అక్కడి నుంచి పార్వతీపురంమన్యం జిల్లా కలెక్టర్గా బదిలీ అయ్యారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలే నేపథ్యంగా మన్యం జిల్లాలో తల్లి , పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఖీప్రిజం 10ఖీ కార్యక్రమంలో ఆయన చేసిన కృషికి 2023లో ప్రధానమంత్రి అవార్డును అందుకున్నారు. జిల్లా కలెక్టర్‌గా, నిశాంత్ కుమార్ ప్రిజం 10 కార్యక్రమాన్ని అమలు చేశారు, ఇది అధికప్రమాదకర గర్భాలు, శిశు సంరక్షణను లక్ష్యంగా చేసుకోవడానికి సాంకేతికత మరియు సమాజ భాగస్వామ్యాన్ని ఉపయోగించడం ద్వారా శిశు మరణాలు, ప్రసూతి మరణాలు తగ్గించడానికి ఒక సమగ్ర చొరవ చూపారు. అంతేకాకుండా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచడానికి ఆయన ఖీమై స్కూల్, మై ప్రైడ్ఖీ( నా పాఠశాల, నా గర్వం ) పేరుతోప్రభుత్వ పాఠశాలల నాణ్యతను పెంచడానికి, విద్యా పనితీరును మెరుగుపరచడానికి, విద్యార్థులకు ఉన్నత విద్యను ప్రోత్సహించడానికి పార్వతీపురంమన్యం జిల్లాలో వినూత్నంగా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క ఎక్సైజ్ , ప్రొహిబిషన్ డైరెక్టర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

**కొత్త కలెక్టర్ బయోడేటా**
పేరు: నిశాంత్ కుమార్
పుట్టిన తేదీ:15.7.1990
రాష్ట్రం: రాజస్థాన్ (జోధ్పూర్)
డిగ్రీ: జోధ్పూర్ లా యూనివర్సిటీ

### దువ్వూరులో యూరియా దందా -

## రైతులకు అందని ద్రాక్షలా ఎరువు

**దువ్వూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**


రాత్రివేళల్లో తరలిస్తున్న యూరియా

దువ్వూరు మండలంలో రాత్రి వేళల్లో యూరియా సంచులు గుట్టు చప్పుడు కాకుండా తరలిపోతుండటంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ప్రశ్నిస్తే, మా ఇష్టం.. మేము ఎప్పుడైనా బయటకు బ్లాక్‌లో అమ్ముకుంటాము. మాకు అందరు అధికారులు తెలుసు" అంటూ ఓ ప్రైవేట్ ఎరువుల దుకాణం ఏజెన్సీ వారు రెచ్చిపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తున్న యూరియా రైతులకు అందకపోతే దాని ప్రయోజనం ఏమిటి? రాత్రిళ్లే బ్లాక్ మార్కెట్‌కు వెళ్ళిపోతుంటే రైతులకి ఎప్పుడు దొరుకుతుంది?" అని ప్రశ్నిస్తున్నారు. ఇలా కొనసాగితే దువ్వూరు రైతులకు యూరియా అందని ద్రాక్షలా మారిపోతుందనే భయం వ్యక్తమవుతోంది. ఇంత జరుగుతున్నా ఇలాంటి ప్రైవేట్ ఏజెన్సీలపై అధికారులు ఏమి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## టిడిపి బలోపేతానికి కలిసి పని చేద్దాం

### టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు



**రాజంపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవా ర్త**

టిడిపి కార్యకర్తల పార్టీ అని,సమస్యలు ఉంటే పరిష్కరించుకుందామని,రాబోవు ఎన్నికలలో నందలూరు మండలంలో తిరుగులేని విషయాన్ని సాధిద్దామని జగన్మోహన్ రాజు పిలుపునిచ్చారు. నందలూరు టిడిపి కార్యకర్తల సమావేశంలో రాజంపేట ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ కార్యకర్తలకు కావలసిన అన్ని విషయాలలోనూ తాను సంపూర్ణ సహకారం అందిస్తానని, ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయి నందలూరు లో టిడిపి నీ తిరుగులేని శక్తి గా తీర్చి దిద్దుద్దాం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్,నందలూరు మండలం నందలూరు పంచాయతీ నీలిపల్లి ఉప్పు శెట్టి సుధీర్ ఆధ్వర్యంలో నందలూరు సర్పంచ్ రాము, రెడ్డయ్య ఉప్పు శెట్టి ప్రసాదు, అన్నపల్లి సుబ్బయ్య, శీను, తుమ్మలూరు మనీ, గన్నపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జిని పునర్నిర్మించి ఇబ్బందులు తొలగించండి

**బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 11 ,ప్రభాతవార్త**

ఈ మధ్యకాలంలో వచ్చిన వర్షాల కారణంగా సిద్ధవటం సమీపంలో బ్రిడ్జి కుంగిన విషయం అందరికీ తెలిసిందే. ఈ కారణంగా వాహనాల రాకపోకలు తాత్కాలికంగా జరుగుతున్నాయి తప్ప పూర్తిస్థాయిలో జరగాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దీంతో వాహనదారుల ఇబ్బందులను గుర్తించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం కడప జిల్లా ఆర్ అండ్ బి డి ఈనీ బీజేవైఎం కడప జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ కలిసి రైతు పత్రం అందించారు. ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణానికి ఎటువంటి టెండరు పిలవలేదనీ. ప్రక్కన ఏర్పాటు చేసిన తాత్కాలిక రహదారిలో వెళుటకు వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవేళ వర్షం ఎక్కువగా వచ్చినచో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రహదారు లు కూడా ప్రయాణానికి వీలు లేకుండ పోతుంది పూర్తిగా రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు . వెంటనే నూతన శాశ్వత బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పిలిచి శాశ్వత రహదారి ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ నాయుడు , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర, బీజేవైఎం నాయకులు శ్రీకాంత్, ఓబులేసు, సాయి, షణ్ముఖ్, ఇలియాస్, నివేద్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

రాజంపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రాజంపేట ప్రాజెక్టు మహాసభలో సిఐటియు డిమాండ్ చేసింది. అన్నమయ్య జిల్లా రాజంపే ట ఐసిడిఎస్ ప్రాజెక్టు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రెండవ మహాసభ శనివారం ఎన్జీవో హోమ్ లో ఎం. విజయమ్మ, అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభ కు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేల్ రవికుమార్, అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు, ఎస్ శ్రీలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్లను మూడో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఆయాలను, నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. . గుజరాత్ హైకోర్టు, వర్కర్ కి 24,800, ఆయాకు 20300, ఇవ్వాలని తీర్పు వచ్చిందన్నారు. దీన్ని ఆంధ్రప్రదేశ్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీ ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారని ప్రభుత్వం వచ్చి 14 నెలలైనా వేతనాలు పెంచలేదన్నారు, 42 రోజుల సమ్మె సందర్భంగా వేతనాలు జూన్లో పెంచుతామని రాత మూలకంగా గత ప్రభుత్వం అగ్రిమెంట్ చేసిందని తెలిపారు, గ్రాడ్యుయేటి కార్మిక చట్టాల ప్రకారం అమలు చేయాలన్నారు. మినీ వర్క ర్ల



మహాసభలో సంఘీభావం వ్యక్తం చేస్తున్న అంగన్వాడి మహిళలు

మెయిన్ వర్కర్లుగా మార్చిన స్థానంలో ఖాళీగా ఉ న్న 5000 ఆయా పోస్టు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. సెంటర్లకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఐక్యంగా సిఐటియు ఆధ్వర్యంలో సంఘాల బలపరుచుకొని భవిష్యత్తులో తమ హక్కుల కోసం పోరాడే సాధించుకోవాలనే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు, అధ్యక్ష కార్యదర్శులు, ఎం విజయమ్మ, ఎం ఈశ్వరమ్మ, అమరావతి, శివరంజని, శివ జ్యోత్స్న, సుస్మిత, ఇందిరమ్మ, అనురాధ, విజయలక్ష్మి ఉమాదేవి, నాగరత్న, మమతా, తులసి, అరుణమ్మ, లక్ష్మీదేవి ,సుజాత, ప్రతిమ, వనిత, స్వర్ణ, వరలక్ష్మి, నాగరాణి పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్నవారిని ఆదుకునేందుకే సీఎం సహాయనిధి

### టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు



రాజంపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవా ర్త

అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడే వారిని ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో చమర్తి పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గుంటూరు భాగ్యమ్మ 66804, పేరూరు కృష్ణయ్య 153930, షేక్ సర్దార్ భాష 77063, సిగొల్ల వెంకటసుబ్బయ్య 22114, చమర్తి సునీత 41112, గుడారు వెంకట మనోహర్ 40125, చింతకుంట వెంకటసుబ్బమ్మ 40000, కొంగని శ్రీనివాసులు 40000, అమ్మినేని లక్ష్మమ్మ 52284, ఏ రమేష్ 155302, పాలేటి పాపయ్య32500, బిట్టా దేవమ్మ37205, లేబాక మల్లేశ్వరి42378, రెబ్బ బాలకృష్ణ25000 రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గీతాంజలి రమణ, కుచివారిపల్లె వెంకటేశ్వర్లు, కళాధర్, మనుబోలు వెంకటసుబ్బయ్య, ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సేవకే ప్రతీకగా నిలిచిన మేఐహెల్ప్యూ ఫౌండేషన్

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :



స్థానిక రామేశ్వరం నందు నివాసం ఉంటున్న గడ్డం వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు లేకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మేఐ హెల్ప్యూ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్‌ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, అహమ్మద్ హుస్సేన్, కుళాయి రెడ్డి, కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిషెట్టి వెంకటాలక్షుమ్మ సుమన్ బాబు, సురేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మంచి అలవాట్లతో మనమంతా క్షేమం



కెవిపల్లి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :

సంక్రమణ వ్యాధుల్ని నిర్లక్ష్యం చేయక ప్రారంభ దశలోనే డాక్టర్ల వద్ద తగిన చికిత్సలు, పొందితే చక్కటి ఫలితం ఉంటుందని తలుపుల పి. హెచ్. సి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శ్రీగిరీష విద్యార్థులతో హితవు పలికారు. గురువారం తలుపుల జెడ్ పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధులు నివారణ చర్యలు అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థి లక్ష్య సాధనలో ముందుకు సాగాలంటే వ్యక్తిగత ,పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత నిస్తూ, బయట ఆహార పదార్థాలను తినరాదని, ఇంట్లో తయారుచేసిన మంచి పౌష్టికాహారం, స్థానికంగా లభ్యమయ్యే సీజనల్ పండ్లను భుజించాలని, తగినంత నిద్ర , సురక్షిత నీరు, చేతులు శుభ్రత పాటిస్తూ దోమకాటు నుండి మనల్ని మనం కాపాడుకోవాలని డా: శ్రీగిరీష విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, హెడ్మాస్టరు రెడ్డప్ప మరియు టీచర్లు, ఏయన్ యం ఫా మున్నీసా, ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుల ధ్రువీకరణ నమోదు పత్రాలకు సహకరించాలి

సుండుపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :



మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి కుటుంబ సభ్యులు సుమోటో కుల ధ్రువీకరణ పత్రాల నమోదు కొరకు వివరాలు తెలియజేయాలని సుండుపల్లి మండల ఎమ్మార్వో మహబూబ్ చాంద్ తెలిపారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమోటో కుల ధ్రువీకరణ కొరకు ఆధార్ కార్డు రేషన్ కార్డు వివరాలు తెలియజేసిన వారికి ఉచితంగా కుల ధ్రువీకరణ పత్రాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అలాగే ఇంటింటా సర్వే నిర్వహిస్తున్న వీఆర్వోలకు విఆర్ఏలకు ప్రజలు సహకరించి వివరాలను తెలియజేయాలని తెలిపారు. ఇదివరకే వీఆర్వోలు ఇంటంటే సర్వే నిర్వహిస్తున్నారని వారికి పూర్తి సమాచారం ఇచ్చి సహకరించాలని తెలియజేశారు. మండల కేంద్రంలో విఆర్ఓ బసయ్య సర్వే వీఆర్ఏ రమణ ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు.

## వెల్లటూరు మాజీ సర్పంచ్ మస్తాన్‌బీ మృతి

పెండ్లిమర్రి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

మండలంలోని వెల్లటూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మస్తాన్‌బీ మృతి చెందినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. ఈమె కొంత కాలం నుంచి అనారోగ్యంతో ఉండడంతో పరిస్థితి విషమించి గురువారం మృతి చెందారు. ఆమె అంత్యక్రియలు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆమె భర్త హుసేన్ తెలిపారు.

## అధ్యాపకులు నాగరాజు కు డాక్టర్ రేట్





రామసముద్రం సెప్టెంబర్ 11ప్రభాతవార్త

మండలం లోని ఏపీ మోడల్ స్కూల్ అర్థశాస్త్ర అధ్యాపకులుగా పనిచేయుచున్న కేపీ నాగరాజు ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు ఎడ్యుకేషన్ సోషల్ సర్వీస్ కింద ఇవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మండలంలోనే మొట్ట మొదటి స్కౌట్ గైడ్స్ ను విద్యార్థులకు ఏర్పాటు చేశానని జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో స్కౌట్ కు విద్యార్థులు పాల్గొనే విధంగా కృషి చేసానన్నారు. ఇది వరకే మండల, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందానన్నారు. వృత్తి పట్ల అంకితబావం కలిగిన వ్యక్తి నన్నారు. నాగరాజు కి డాక్టర్ రేట్ రావడంతో వీరికి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి





లక్కిరెడ్డిపల్లి ; సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

వెలిగల్లు ప్రాజెక్టు పైపులైన్ ద్వారా లక్కిరెడ్డిపల్లె టౌను పరిధిలో తాగునీటితో ఇబ్బంది పడుతున్న , అన్ని వార్డులకు మళ్ళించడమే శాశ్వత పరిష్కారం మార్గమని, సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు అన్నారు, గురువారం 2,3 వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పదుల సంవత్సరాలుగా వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, మూడు మండలాల్లోని అన్ని గ్రామాలకు త్రాగునీరు తోపాటు 24 వేల ఎకరాలకు సాగునీరు తాగని రెండు ఇస్తామని గత ప్రభుత్వంలో పాలకులు తెలిపారని అనంతరం పట్టించుకోవడంలేదని వారు అన్నారు గతంలో కూడా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో వెలిగల్లు ప్రాజెక్టు నుండి కడప కలెక్టర్ కార్యాలయం, వరకు వెలిగల్లు ప్రాజెక్టు పైపులైన్ ద్వారా అన్ని గ్రామాలకు తాగునీరు అందించాలని పాదయాత్ర చేపట్టామన్నారు, ఇప్పటికే ఉన్న బోర్లలో భూగర్భ జలాలు అడుగంటిపోయి వెయ్యి అడుగుల లోపలికి బోరువేసిన నీటి జాడ లేదన్నారు, ఇప్పటికైనా వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా అన్ని చెరువులకు నీటిని నింపి ఇప్పటికే నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్న అన్ని గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ లక్కిరెడ్డిపల్లి మండల కార్యదర్శి కే ఓబులేసు, సహాయ కార్యదర్శి వీరాంజనేయులు, పాల్గొన్నారు

## పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దూరం



లక్కిరెడ్డిపల్లి; సెప్టెంబర్ 11, ప్రభాత వార్త

మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దూరంగా ఉంటాయని మలేరియా సబ్ యూనిట్ అధికారి జి జై రామయ్య పేర్కొన్నారు గురువారం లక్కిరెడ్డిపల్లి లోని దేవలంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లక్కిరెడ్డిపల్లి కమ్యూనిటీ హాస్పిటల్లో ఆయన పరిశీలించారు ఎక్కువ ఉన్నారని వీరికి రక్త పరీక్షలు చేయించి తగు చికిత్స నిర్వహించాలని డాక్టర్లకు తెలియజేశారు పల్లిలోని సర్పంచ్ అహల్య పంచాయత్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన లక్కిరెడ్డిపల్లి మురుగు కుంటల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విష జ్వరాలు ప్రబలకుండా గ్రామపంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు అంతేకాకుండా ప్రజలకు ఆరోగ్య సూత్రాలు గురించి తెలియజేయాలి దోమల వల్ల డెంగు మలేరియా చికెన్ గున్యా వంటి జ్వరాలు జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు ఇంటి ఆవరణంలో మురికి నీరు నిలవనీయకుండా వర్షాకాలంలో కాచిన నీళ్లు చల్లార్చి తాగాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ దేవదానం ఆరోగ్య కార్యకర్తలు రాజేంద్రప్రసాద్ బేబీ ఆశ వర్కర్లు డాక్టర్లు పాల్గొన్నారు.

## కూడా చైర్మన్ ను కలిసిన పాటూరి

చిట్వేలి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:

కూడా చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డిని ఆయన నివాసం లో క్లాస్ వన్ కాంట్రాక్టర్, టిడిపి నాయకులు పాటూరి శ్రీనివాసులు రెడ్డి గురువారం మర్యాదపూర్వం కలిశారు. మండల పరిధిలోని దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ఇన్చార్జి దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ మరింత పట్టిష్టం అయ్యేందుకు కావలసిన అంశాలను గూర్చి చర్చించినట్లు పాటూరి తెలిపారు. గ్రామస్థాయిలో టిడిపి బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు టిడిపి నాయకులు పాటూరి శ్రీనివాసులు రెడ్డి తెలియపరిచారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీలు గుండయ్య, కోటేశ్వర నాయుడు, సుబ్రహ్మణ్యం, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవికుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ అవార్డు గెలుచుకున్న సుండుపల్లె వాసి..

సుండుపల్లె, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :



గత రెండు రోజుల క్రితం కేరళ రాష్ట్రం కొచ్చిన్ లో ఆల్ ఏ జి గ్రూప్ జిమ్నాస్టిక్స్ నేషనల్ ఛాంపియన్ షిప్ లోగ్రూపు విభాగంలో సింగల్ విభాగంలో నేషనల్ ద్వితీయ అవార్డును (సిల్వర్) సుండుపల్లి నివాసి బెంగళూరులో ఉన్న కూరపాటి మోక్తిక దక్కించుకున్నారు. సుండుపల్లె సాయన్నగారి పల్లెకు చెందిన రంగనాథ్ బాబు ఉద్యోగరీత్యా బెంగళూరు లో నివసిస్తున్నారు. వారి కుమార్తె బెంగళూరు సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఆరవ తరగతి చదువుతూ పాఠశాలలో ఎన్నో అవార్డులు గెలుచుకొని, ఇటీవల కేరళ కొచ్చి సైనా నెహ్వాల్ స్కై కోర్ట్స్ రీజినల్ రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం స్పోర్ట్స్ సెంటర్లో నిర్వహించిన నేషనల్ ఛాంపియన్స్ లో ప్రతిభ కనబరిచి నేషనల్ అవార్డును అందుకున్నారు. నేషనల్ అవార్డుకు ద్వితీయ స్థానంలో ఎంపిక కావడంతో వారి కుటుంబ సభ్యులు వారి తాత రంగయ్య నాయుడు ఆనందం వ్యక్తం చేశారు.

## దువ్వూరులో భారీ వర్షం

దువ్వూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరులో, చుట్టుప్రక్కల గ్రామాల్లోనూ బుధవారం రాత్రి భారీ వర్షం కురిసింది. అర్ధరాత్రి నుండి గురువారం ఉదయం వరకు 52.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయింది. భారీ వర్షం రావడంతో మండలంలోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించాయి. అలాగే నీలాపురం నుండి సుగాలి తాండకు వెళ్లే ప్రాంతంలో వంక ఉండటంతో వంకకు ఎక్కువగా నీరు రావడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. ప్రతి ఏడాది సుగాలి తాండ ప్రజలు ఈ వంకతో ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఈ వంక పై వంతెన నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆయన హామీ మేరకు నిధులు కూడా కేటాయించారు. అయితే ఇంతవరకు టెండర్లు జరగకపోవడంతో నీలాపురం తాండా వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని టెండర్లు పూర్తిచేసి వంతెనను నిర్మించాలని కోరుతున్నారు. అలాగే మండలంలోని లోతట్టు ప్రాంతాల్లో వంకల వద్ద వరి, ఉల్లి వంటి పంటలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఏది ఏమైనా వారం రోజులుగా ఎండలు ఎక్కువగా ఉండగా బుధవారం రాత్రి కురిసిన వర్షంతో ప్రజలకు ఉపశమనం కలిగింది. ఈ వర్షం కొన్ని పంటలకు మేలు కాగా మరి కొన్ని పంటలకు నష్టం కలిగిందని చెప్పవచ్చును.

## హైస్కూల్ ప్లస్ లో ఎస్ జి ఎఫ్ క్రీడలు.

చిట్వేలి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:

మండల స్థాయి స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్) క్రీడలకు చిట్వేలి హైస్కూల్ ప్లస్ ప్రాంగణం కానున్నదని ఎంఈఓ కోదండ నాయుడు, ఈశ్వరయ్య, హెచ్ఎం దుర్గరాజులు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 18 గేమ్స్, 19 అథ్లెటిక్స్ ను రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, యోగ, అథ్లెటిక్స్, చెస్ మొదలగు ఏడు అంశాలలో క్రీడా పోటీలు ఉంటాయన్నారు. కేజీబీవీలు, ఏపీ మోడల్ స్కూల్, హైస్కూల్ ప్లస్ లలో చదివే ఇంటర్ విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల పీడీ, పిఇటి లు అర్హత గల క్రీడాకారుల జాబితా, మధ్యాహ్నం భోజన అటెండెన్స్ ఫామ్స్ వెంట తీసుకొని రావాలని వారు సూచించారు. మరిన్ని వివరాలకు ప్రధానోపాధ్యాయులు ఫోన్ నెంబర్ 9966173441 సంప్రదించగలరని తెలిపారు.

## ఎమ్మెల్యే ఆదిని విమర్శించే అర్హత నీకు లేదు

జమ్మలమడుగు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

జమ్మలమడుగు నియోజకవర్గంలోని అన్ని మండలాలను గ్రామీణ ప్రాంతాలను సైతం ఆధునీకరణ చేస్తూ అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిని విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డికి ఏమాత్రం లేదని జమ్మలమడుగు మార్కెట్ యార్డు చైర్మన్ దేవగుడి నాగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని రిపబ్లిక్ క్లబ్ ఆవరణలో మార్కెట్ యార్డు చైర్మన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు, మండల కేంద్రాలకు రోడ్డు నిర్మాణాలు అభివృద్ధి చేయడం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నగదు పంపిణీ చేయడం అలాగే ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర పథకం ద్వారా రూ.15వేలు, తల్లికి వందనం పథకం ద్వారా మహిళలకు ఇంట్లో ఎంత మంది విద్యార్థులుంటే అందరికీ పథకం వర్తింపజేయడం, ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ఫసల్ బీమా పథకం కింద ఇన్సూరెన్స్ డబ్బులు మంజూరు ఇలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అమలు అవుతున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చేస్తున్న జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిని విమర్శించే హక్కు ఎమ్మెల్సీకి లేదన్నారు. ఇప్పటికైనా కల్లబొల్లి మాటలు చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్న ఎమ్మెల్సీ, వైసీపీ నాయకులు చేస్తున్న అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అభివృద్ధిని చూసి ఓర్వలేని మాటలు మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఇఓగా నాగభూషణం రెడ్డి

వేంపల్లె :సెప్టెంబర్ 11:(ప్రభాత వార్త)

స్థానిక గ్రామ పంచాయతీ ఇఓగా నాగభూషణం రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారిణి రాజ్యలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖులు శాలువ కప్పి ఇఓ నాగభూషణం రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇఓ మాట్లాడుతూ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, వార్డు సభ్యులు, అన్ని పార్టీల నాయకులు, ప్రజల సహకారంతో వేంపల్లె ని స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. పంచాయతీలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.



## నారా లోకేష్‌తో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు

జమ్మలమడుగు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:



తెలుగు వారికి ఆపద అనే పదం వినబడితే చాలు ఆపదకే అడ్డుగా నిలుస్తారు నారా లోకేష్ అని జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి అన్నారు. గురువారం తెదేపా కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేపాల్ లో జరుగుతున్న మారణహోమంలో తెలుగు వవారు ఉన్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా అనంతపురం పర్యటనను రద్దు చేసుకొని ఉదయానే హుటా హుటిన సచివాలయానికి చేరుకున్నారు. రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూంను కమాండ్ కంట్రోల్ రూంగా మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారు. బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారన్నారు. అక్కడ చిక్కుకున్న తెలుగు ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా చేశారు. ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ చాటి చెప్పారు. సుమారు 215 మంది తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ పాత్ర పోషంచారు. నేపాల్లో తెలుగు వారు చిక్కుకుంటే జగన్‌రెడ్డి నుంచి కనీస స్పం దన లేదన్నారు. ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న తెలుగు వారిని, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని స్వదేశానికి తీసుకురావడంలో చంద్రబాబునాయుడు కీలకపాత్ర పోషించారన్నారు. ఇప్పుడు లోకేష్ బాబు నేపాల్ నుంచి తెలుగు వారిని సురక్షితంగా తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాల నాగిరెడ్డి, పుల్లారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 20 కుటుంబాలు టిడిపిలో చేరిక



సంబేపల్లి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

సంబేపల్లి మండలం గుట్టపల్లి గ్రామానికి చెందిన వైసిపి ఎంపీటీసీ పొత్తూరి రవీంద్రనాయుడు ఆయన సోదరులు పోత్తూరు వేణుగోపాల్ నాయుడు గురువారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోనే స్టేట్ గెస్ట్ హౌస్ నందు తన అనుచరులతో 20 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి టిడిపిలోకి చేరారు వీరికి రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలయకిరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు టిడిపి నాయకులు ప్రభాకర్ నాయుడు సంబేపల్లి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు 58 టన్నులు యూరియా పంపిణీ

దువ్వూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శుక్రవారం 58 టన్నులు యూరియా పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. కానగూడురు రైతు సేవా కేంద్రానికి 10టన్నులు, పెద్ద జొన్నవరంకు 10, ఎర్రబల్లె రైతు సేవా కేంద్రానికి 20, మన గ్రోమోర్ కేంద్రానికి 9, ప్రైవేట్ డిలర్లకు 9 టన్నులు యూరియా వచ్చిందన్నారు. మొత్తం 58 టన్నుల యూరియా ఆయా గ్రామాల రైతులకు పంపిణీ చేస్తారని తెలిపారు. యూరియా కావలసిన రైతులు శుక్రవారం ఉదయం 9 గంటలకు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్కు తో రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి యూరియా కొనుగోలు చేయవచ్చునని తెలిపారు.

## ధర్మాసుపత్రి సమస్యలను పరిష్కరించండి

### భాజాపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్..



వేంపల్లి: సెప్టెంబర్ 11 (ప్రభాత వార్త):

ఐదు మాడలాలకు కూడాలి గా ఉన్న వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఆరోగ్య, వైద్యవిద్యా శాఖ మంత్రి ని కోరినట్లు భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం గండి క్షేత్రానికి విచ్చేసిన మంత్రి ని కలసి సమస్యలను విన్నవించారు. ఈ ఆసుపత్రికి ప్రతినిత్యం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 500 మంది రోగులు చికిత్సలకు వస్తుంటారని అన్నారు. గత వైకాపా హయాంలో 9 కోట్లతో చేపట్టిన ఆసుపత్రి విస్తరణ పనులు అర్థాంతరంగా ఆగిపోయాయని తెలిపారు. దీనివల్ల వైద్య సిబ్బంది, రోగులు ఇబ్బందులు పడుతున్నట్లు మంత్రికి వివరించినట్లు తెలిపారు. త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, మునగల చంద్ర, రవి యాదవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముద్ది శివకృష్ణ, గండి మాజీ చైర్మన్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లల్లో దొంగతనం చేసే వ్యక్తికి రెండేళ్లు జైలు శిక్ష

మదనపల్లె క్రైమ్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త.

ఇళ్లల్లో చోరీలకు పాల్పడే దొంగకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ మదనపల్లె రెండవ అదనపు జ్యుడీసియల్ కోర్టు జడ్జి గురువారం తీర్పు ఇచ్చినట్లు టూ టౌన్ సీఐ రాజారెడ్డి తెలిపారు. మదనపల్లె టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో రెండు ఇళ్లల్లో దొంగతనం చేసిన కేసులో చీకిలగుట్టలో ఉండే కావడి సోమశేఖర్‌ను అప్పటి పోలీసులు అరెస్టు చేశారు. కేసు విచారణ జరిగి, నేరం రుజువుకావడంతో ఒక్కొక్క కేసులో ఏడాది పాటు జైలు శిక్ష, రు. 1000ల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందని సీఐ తెలిపారు.

## కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌కు దక్కని న్యాయం

పులివెందుల, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :

దశాబ్దకాలంగా విశ్వవిద్యాలయాలలో సేవలంది స్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌కు సరిఅయిన న్యాయం దక్కడం లేదు . అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు స్పష్టత ఉన్నా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌కి సమాన వేతనం లభించడం లేదు. కనీసం కూటమి ప్రభుత్వం అయిన న్యాయం చేయాలంటూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ అవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాల యాలలో, కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు దశాబ్ద కాలంగా నిరంత రాయంగా పనిచేస్తూ ఉన్నారు. ఉన్నత విద్యార్హతలు (పీహెచ్ డి, నెట్, సెట్ ) కలిగిన వీరు, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడమే కాకుండా విశ్వవిద్యాలయాల అభివృద్ధిలోనూ పాలుపంచుకుంటున్నారు. వీరు బోధనతో పాటు అడ్మినిస్ట్రేటివ్ పనుల్లో పాలుపంచుకుని, విశ్వవిద్యాలయాలు ఎన్బిఏ/న్యాక్ గుర్తింపులు పొందడంలో సహకారం అందిస్తున్నారు . అయినప్పటికీ, వీరికి సరైన గౌరవం, గుర్తింపు ఇవ్వకపోవడం విచారకరం. వీరికి గత ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవో. ఆర్టీ.నెంబర్.110 ప్రకారం పీహెచ్డీ లేదా పీజీ మరియు నెట్ లేదా పీజీ మరియు సెట్ అర్హత ఉన్నవారికి కేవలం ..35,000 వేతనం మాత్రమే చెల్లిస్తున్నారు. ఇది డిగ్రీ కాలేజీల లెక్చరర్ల (60,000/), జూనియర్ లెక్చరర్ల (57,700/) వేతనానికి కన్నా చాల తక్కువ. యూజీసీ నార్మ్స్ ప్రకారం అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి వేతనం ఇవ్వాలి, కానీ రాష్ట్ర యూనివర్సిటీలు ఇవ్వడం లేదు. ఒక ఉపాధ్యాయుడు తన భవిష్యత్తుపై నమ్మకం లేకుండా, భయాందోళనలో ఉంటూ , అతను విద్యార్థులకు స్థిరమైన భవిష్యత్తు ఎలా చూపగలడు? ఇది కేవలం వీరికే కాదు, మొత్తం విద్యా వ్యవస్థకే ఆందోళన కలిగించే పరిస్థితి. దశాబ్ద కాలంగా విశ్వవిద్యాల యాల్లో సేవలందిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, యూజీసీ నిబంధనలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే మిగిలిన ఖాళీలను మాత్రమే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని స్పష్టం చేస్తున్నారు.

PASSPORT MISSING

Shaik Shaheen Begum, W/o Shaik Maktiar Basha, D.No. 19/346, Haji Gaffor Saheb Street, Kadapa City. Y.S.R. Kadapa Dist. A.P., Pass Port No. N9831361 Loss my passport at Seven Road Circle, anybody findout please inform the above address.

PASSPORT MISSING

Mohammed Gaffar Ahmed Shaik, S/o Shaik Maktiar Basha, D.No. 19/346, Haji Gaffor Saheb Street, Kadapa City. Y.S.R. Kadapa Dist. A.P., Pass Port No. K1829750 Loss my passport at Seven Road Circle, anybody findout please inform the above address.

## సేంద్రీయ, నానో ఎరువుల వినియోగం పెంచాలి

రామాపురం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని సుద్దమల్ల పంచాయతీ ఓబుల్రెడ్డి గారి పల్లెలో గురువారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారి నాగమణి మాట్లాడుతూ. యూరియా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రసాయన ఎరువులు అధికంగా వాడటం వల్ల భూములు సారాన్ని కోల్పోతున్నాయని, అందుకే రైతులు సేంద్రీయ, నానో, జీవన ఎరువులను వినియోగించాలని సూచించారు. మండలంలో యూరియా కొరత లేదన్నారు.పంట పెట్టిన ప్రతి రైతుకు యూరియా కొరత లేకుండా వుంది అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్సి ఏవో ప్రభావతమ్మ, రైతు భరోసా ఇంచార్జ్ రేఖ, రైతులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

రామాపురం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని రాచ పల్లె పంచాయతీ వడ్డేపల్లి కు చెందిన రైతు. మరియు కూలి కుంచపు నాగేంద్ర (33) అప్పు లు చేసుకుని దిక్కుతోచని స్థితిలో బుధవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు రాచపల్లె పంచాయతీ వడ్డేపల్లికి చెందిన రైతు కుంచం నాగేంద్ర తాను ఎక్కువగా అప్పులు చేయడంతో దిక్కుతోచని స్థితిలో తాను బుధవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు మృతుని తల్లి కుంచపు వెంకట లక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉరి వేసుకొని ఆత్మహత్య పాల్పడి మృతిని ఇంటి వద్దకు వెళ్లి మృతిని శవపరీక్షకై రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శవ పరీక్ష అనంతరం తన బంధువులకు అప్పగించారు. మృతునికి భార్య ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి

రాయచోటి; సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని uecwu citu డిస్కం అధ్యక్షులు సుబ్రమణ్యం రాజు, పేర్కొన్నారు గురువారం రాయచోటిలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారికి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ H-176 citu అనుబందం రాష్ట్రకమిటి పిలుపు లో భాగంగా విద్యుత్ కార్మికుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది . విద్యుత్ సమస్యలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2022 పి ఆర్ సి ప్రకారం రావలసిన అరియర్స్ ఇవ్వాలని సర్వీస్ ఇంక్రిమెంట్‌ను ఇవ్వాలని మంత్రిని కోరడం జరిగింది. మీకు న్యాయం చేస్తామని అసెంబ్లీలో కూడా చర్చిస్తాము అని చెప్పడం జరిగింది uecwu citu డిస్కం అధ్యక్షులు సుబ్రమణ్యం రాజు,రాయచోటి డివిజన్ అధ్యక్షులు నాగేష్ గౌడ్ కమిటీ సభ్యులు రామాంజనేయ రెడ్డి, రామాంజనేయులు మరియు విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

## పందుల యజమానులకు పంచాయతీ నోటీసులు

ఒంటిమిట్ట సెప్టెంబర్ 11( ప్రభాతవార్త)



మండల కేంద్రమైన ఒంటిమిట్ట పరిసరాల్లో, బస్టాండు, వీధుల్లో, దేవాలయాల వద్ద పందులు ఎక్కువగా తిరుగుతూన్న నేపథ్యంలో ప్రజా ఆరోగ్య దృష్ట్యా వాటిని అరికట్టేందుకు గురువారం ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పందుల యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పందుల యజమానులతో మాట్లాడుతూ ఎన్నిసార్లు చెప్పినప్పటికీ తమ పందులను ఇంటి వద్దనే ఉంచుకోకుండా బయటికి వదులుతు నిర్లక్ష్యంగా ఉన్నారని దీంతో ఎక్కడపడితే అక్కడ పందులు సంచరిస్తూ ఉన్నందున ప్రజలకు వ్యాధులు వస్తున్నాయని ఇకపై నుంచి తమ పందులు ప్రజా సంచరిత ప్రాంతాల్లో తిరుగుతున్నట్లయితే తగిన చర్యలు తీసుకొని పందులను పట్టించి దూర ప్రాంతాల్లో వదిలేయడం జరుగుతుందని కావున తమ ఇండ్ల వద్ద ఒక పాక వేసుకొని పందులను ఆ పాకలోనే ఉంచుకోవాల్సిందిగా పందుల యజమానులను మందలిస్తూ నోటీసులు జారీ చేయడం జరిగింది.

## ప్రభుత్వ ఐటిఐలో 16న జాబ్ మేళా

తొండూరు సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :

స్థానిక తొండూరు ప్రభుత్వ ఐ.టి.ఐ నందు ఈనెల 16వ తేదీ మంగళవారం నాడు ఐ.టి.ఐ కోర్సు పూర్తి అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధాన కార్యక్రమం జరుపబడుచున్నది. అలాగే కోర్సు పూర్తయిన విద్యార్థులకు ఉద్యోగ నియామకాలు కొరకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించుచున్నామని కళాశాల ప్రిన్సిపల్ వై.వెంకట్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు ప్రముఖ కంపెనీలైన ఏ.ఐ.ఎల్ డిక్సన్ టెక్నాలజీస్ కొప్పర్తి, జాన్ డీర్ పులివెందుల, అశోక్ లైలాండ్ కడప కంపెనీల యొక్క ప్రతినిధులు హాజరై విద్యార్థులను ఎంపిక చేస్తారని తెలిపారు ఇంతకుముందు ఐ.టి.ఐ పాసైన విద్యార్థులు కూడా పాల్గొని వారి యొక్క సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేసి కంపెనీలలోకి తీసుకోవడం జరుగుతుంది. కావున ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులు ఎవరైనా ఉంటే ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మైదుకూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో గల వార్డు సచివాలయం కార్యదర్శులు అందరూ గ్రామవార్డు రాష్ట్ర ఉద్యోగుల జేఏసికి అనుబంధంగా, ఉద్యోగులకు ఎదురవుతున్న టువంటి సమస్యలు, వాలంటీర్ డ్యూటీ లైన సర్వేల వలన ఇబ్బంది మరియు రావాల్సిన ఇంక్రిమెంట్, ప్రమోషన్స్‌ల కోసం ఈ రోజు ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డికి మరియు మేనేజర్ పరమేశ్వర్‌రెడ్డికి నోటీస్ అందజేయడం జరిగింది. వార్డు సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## వర్షపు నీటి సమస్యను పరిష్కరించాలి

ఎడ్యుకేషన్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

కడప నగరంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు మౌలిక సమస్యలను,వర్షపు నీటి సమస్యను పరిష్కరించాలని ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి, యువజన సంఘం (పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో ఐటిఐ కళాశాలలో చేరిన వర్షపు నీటిని గురువారం నాడు పరిశీలించారు.ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో చిన్నపాటి వర్షం వచ్చిన కళాశాల ప్రాంగణం వర్షపు నీటితో నిండిపోతుందని తద్వారా అక్కడ చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనేక సంవత్సరాలు నుంచి అక్కడ వర్షం వస్తే నీరు నిల్వ ఉంటున్నా, ఆ సమస్యకు పరిష్కార మార్గం చూపకుండా ప్రిన్సిపాల్ రత్నరాజు విద్యార్థుల పట్ల నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని,ప్రస్తుతం సీజనల్ వ్యాధులు నేపథ్యంలో వైరల్ ఫీవర్లు వస్తున్నాయని,వర్షపు నీరు చేరటం వలన దోమలు ఏర్పడి విద్యార్థులకు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని,అక్కడ చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు,ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో వర్షపు నీటిని తొలగించాలని లేని పక్షంలో పిఆర్ఎస్ వైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉదృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ నగర నాయకులు గోపిచంద్, ఆజాద్, రాహుల్ పాల్గొన్నారు.

## గుండ్లపల్లె రైతుల ఆర్గానిక్‌పై అవగాహన యాత్ర

తంబళ్లపల్లె సెప్టెంబర్ 11 ప్రభాతవార్త ః



మండలంలోని గుండ్లపల్లి పంచాయతీ రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన యాత్రపోర్డు, సంస్థతో పాటు అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ సహకారంతో శ్రీకారం చుట్టినట్లు పోర్డు డైరెక్టర్ జె.లలితమ్మ తెలిపారు. గురువారం గుండ్లపల్లి లోని రైతులకు కడప జిల్లా పొద్దుటూరు కు సమీపంలోని కల్లూరులో ప్రకృతి వ్యవసాయ పంటల క్షేత్రంలో అవగాహనకు రైతు యాత్ర ప్రారంభించారు. కల్లూరు వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయంతో పండించిన వరి, ఆకుకూర , పండ్ల తోటలను రైతులు పరిశీలించారు. ఆర్గానిక్ వ్యవసాయంపై గుండ్లపల్లి రైతులకు కల్లూరు వ్యవసాయ క్షేత్ర రైతులు, సి ఎస్ ఆర్ సంస్థ ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంలో భాగంగా కృత్రిమ ఎరువులు, జీవనఎరువులతో పంట ఫలసాయంతో మానవాళికి సంపూర్ణ ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ అధిక దిగుబడి సంక్రమిస్తుందని ఉదహరించారు. నేటి వాతావరణ కాలుష్యం, రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులతో పండిన పంటలుతో అనారోగ్యంతో పాటు కలుషిత వాతావరణంతో సమాజం క్షీణించిపోతున్నట్లు చెప్పారు. కాన రైతులు భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయంతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి ఆరోగ్యవంతంగా జీవించడానికి ముందుకు రావాలన్నారు. ఈ అవగాహన రైతు యాత్రలో సి ఎస్ ఆర్ డైరెక్టర్ ఆదినారాయణ, అభిషేక్ పవన్ కుమార్, ఫోర్డ్ ప్రతినిధులు రమణ, సంపూర్ణ, హేమంత్, అనిత, నరసింహులు, మేటి రైతులు వేటా మల్లికార్జున, తిమ్మప్ప, లక్ష్మయ్య రైతులు పాల్గొన్నారు.

## మోతాదుకు మించి యూరియా వాడొద్దు

గాలివీడు, సెప్టెంబర్ 11(ప్రభాతవార్త):



మోతాదుకు మించి యూరియాను వాడరాదని జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని గోరాన్‌చెరువు గ్రామంలో డీపీఎం వెంకటమోహన్‌తో కలిసి యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అన్నదాతల్లో మార్పు రావాలని భూమి సారవంతాన్ని పెంచి అధిక దిగుబడులు ఇచ్చేలా ఆరోగ్యకరమైన ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. అంతేగాక నానో యూరియా వినియోగంతో బహుళ ప్రయజనాలు కలవన్నారు. అనంతరం యూరియా స్టాక్ పాయింట్లను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే పంపిణీ జరగాలని సిబ్బందిని ఆదేశించారు. యూరియా రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉందని, కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం తెచ్చి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏఓ నవంత్, మండల వ్యవసాయాధికారిణి గౌతమి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## టెంపో, స్కూటర్ ఢీ

గాలివీడు, సెప్టెంబర్ 11(ప్రభాతవార్త):



మండల కేంద్రం నూలివీడు మార్గంలో టెంపో స్కూటర్ ఢీకొన్న ప్రమాదంలో ఇరువురికి గాయాలైనట్లు సమాచారం. స్థానికుల కథనం మేరకు నూలివీడు నుండి గాలివీడు వైపు వస్తున్న టెంపో ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం పరస్పరం ఢీకొనడతో ఇరువురికి గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో క్షతగాత్రులను 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లుగా సమాచారం. అయితే రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జ్వరాలు ప్రబలిన గ్రామాన్ని పరిశీలించిన వైద్యులు

ముద్దనూరు. సెప్టెంబర్ 11. ప్రభాతవార్త:



మండల పరిధిలోని కోడిగాండ్ల పల్లె గ్రామాన్ని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్యశాఖ కార్యాలయం అధికారుల సూచనలతో గురువారం రిమ్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జమున, అసిస్టెంట్ ప్రొఫెషనల్, సామాజిక వైద్య విభాగం డాక్టర్ సురేష్ రెడ్డి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఇటీవల డెంగ్యూ జ్వరం బారినపడి పడి కోలుకున్న వారిని పరామర్శించి తగు సూచనలు సలహాలు చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించి ప్రతి ఒక్కరికి నమూనా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో విష జ్వరాలు ప్రబలడానికి ముఖ్య కారణం గండికోట వెనుక జలాలే కారణమని, నీరు గ్రామం సమీపంలో నిల్వ ఉండడంతో దోమల ఉధృతి అధికం కావడంతో తరసు జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారం అందించే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా.నవాజ్, డా ఖలీఫ్, డా. కిషోర్ రెడ్డి,డాక్టర్ శ్రీకాంత్ ,మండల అబివృద్ధి అధికారి రాధ కృష్ణ వేణి,అసిస్టెంట్ మలేరియా అధికారి1 వెంకట్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై ప్రసాద్ యాదవ్, లక్ష్మయ్య, రామారావు, యల్ టీ జాసన్,ఎచ్ ఎస్ జయమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధిలో చక్రంపేట హైస్కూలు భేష్

పెనగలూరు సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



విద్యాభివృద్ధిలో జగ్గంపేట హై స్కూలు అన్ని రంగాల్లో దేశంగా ఉందని రాయచోటి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి నాగయ్య అన్నారు. గురువారం జగ్గంపేట ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ లేబాకు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ రకాల విద్యాభివృద్ధి పనులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సుదర్శన్‌ను ఆయన అభినందించారు విద్యార్థులకు హిందీ ఉపాధ్యాయురాలు కృష్ణకుమారి అతిధి భోజనం ఏర్పాటు చేశారు. ఉత్తమ ఉపాధ్యాయుడు సుదర్శన్ పాఠశాల విద్యార్థులకు శిక్షణ నిందిస్తున్న కోలాట ప్రదర్శనను తిలకించి ఆయనను అభినందించారు. ఇదిలా ఉండగా దాతల సహాయంతోను, సొంత నిధులతోనూ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న హెడ్మాస్టర్ గోపాలకృష్ణను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఇప్పటినుంచే నిర్దేశిత లక్ష్యంతో కష్టపడి మంచి మార్కులతో కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు సిఆర్పి బాదుషా పాల్గొన్నారు.

## టార్బల్ పట్టకోసం కలెక్టర్‌కు వినతి పత్రం

సుండుపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:

కలెక్టర్‌కు గతంలో రైతుల కోసం తార్పాల్ పట్టలు మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నమయ్య జిల్లా ఉత్తమ ఆదర్శ రైతు అమ్రూ నాయక్ తెలియ చేశారు. కాని వారు ఇంతవరకు స్పందించలేదని, అక్టోబర్ నెలలో రైతులందరూ వరి, వేరుశనగ మరి ఇతర పంటలు నూర్పుడికి వర్షం నుండి ధాన్యాన్ని కాపాడుకోవడానికి మరియు నూర్పుడి చేసుకోవడానికి చాలా వరకు రైతులైన మాకు అవసరం కనుక దయవుంచి మేము పండించుకున్న ధాన్యాన్ని కాపాడుకోవాలంటే తార్పాల్ పట్టలు చాలా అవసరని ఇంకనైనా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వెంటనే తార్బల్ పట్టలు సబ్సిడీకి మంజూరు చేయవలసిందిగా కోరుచున్నామని తెలియజేశారు.

## రైతులకు యూరియా పంపిణీ

రామసముద్రం సెప్టెంబర్ 11ప్రభాతవార్త



మండలంలోని ఊలపాడు గ్రామ పంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, ఎంపిడిఓ గపూర్, వ్యవసాయ అధికారి జాఫర్ గురువారం 230బ్యాగులు పంపిణీ చేశారు. ప్రతి రైతుకు యూరియా అందజేయడం జరుగుతుందన్నారు. పలువురు అధికారులు మాట్లాడుతూ పంటలకు సమృద్ధిగా నత్రజని అందుతుందని, రైతులు నానో యూరియా వాడకం పెంచాలని సూచించారు. యూరియా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నా స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, ఎంపిడిఓ గపూర్, వ్యవసాయాధికారి జాఫర్, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ విజయవంతం

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వ 15 నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల హామీలు పూర్తి చేసి నేపథ్యంలో బుధవారం అనంతపురంలో జరుపుకున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ విజయవంతమైనట్లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. గురువారం తన కార్యాలయంలో మాట్లాడుతూ సభ ఎంతో విజయవంతమైనట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో వైసిపి తెచ్చిన మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి కాలేదని నిర్మాణం పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మాణం పూర్తి చేయాలని నిర్ణయించడంతో దాన్ని వ్యతిరేకిస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలో నిర్మాణం చేపట్టేందుకు ముందుకు వచ్చిన కాంట్రాక్టర్లను బెదిరించే ధోరణిలో వైసీపీ అధికారంలోకి వస్తే అన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యలు చేయడానికి ఆయన ఖండించారు. అనంతపూర్ సభలో తామెవ్వరు ఊహించని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆటోవాలాలకు ప్రతి సంవత్సరం 15000 ఆర్థిక సహాయం ప్రకటించడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో ఆటోవాలాలను గుర్తించి వారందరికీ దసరా రోజున నగదు జమ చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

కలికిరి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :



అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తున్న దృశ్యం

మండల పరిధిలో ఎవరైనా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తామని తహసిల్దార్ హరికుమార్ తెలిపారు గురువారం కొర్లగుంట గ్రామ పరిధిలో 445 సర్వే నెంబర్లు వంక పరంబోకు స్థలములు దుకాణాన్ని నిర్మించుకోవడమే కాకుండా పలు రకాల వ్యాపార సముదాయాలను నిర్వహిస్తున్న వ్యక్తి ఆక్రమించుకున్న స్థలాన్ని స్వాధీనం చేసుకుని కట్టడాలను కూల్చివేసామని ఆయన అన్నారు అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారి అనుమతితో మండల పరిధిలో ముందస్తు అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదని వాటిని నోటీసులు జారీ చేసి కూల్చ వేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డీకేటీలు వంకలు వాగులు ప్రభుత్వ భూములు జోలికొస్తే చర్యలు తప్పవు తాసిల్దార్ హరి కుమార్ మండల సర్వేయర్ రెడ్డప్ప వీఆర్వోలు సురేష్ కుమార్ రెడ్డి ప్రసాద్ రెడ్డి గౌరీ దశరథ నారాయణ అనంతరాజు సచివాలయం సర్వే నాగేంద్ర విఆర్ఏలు మల్లీ పోలీస్ సిబ్బంది విజయ్ కుమార్ మదనమోహన్ రెడ్డి ట్రాన్స్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు నానో యూరియా దృష్టి సారించండి

తంబళ్లపల్లె సెప్టెంబర్ 11 ప్రభాతవార్త ః



మండలంలోని రైతులు యూరియా బదులుగా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఇచ్చే నానో యూరియా వాడకంపై దృష్టి సారించాలని స్పెషలాఫీసర్ అమరనాథరెడ్డి సూచించారు. గురువారం ఆయన ఎంపీడీవో థామస్ రాజాతో కలిసి కోసువారిపల్లె, బలకవారిపల్లె పంచాయతీలలో రైతుల గ్రామసభల్లో మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించాలని తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించాలని సూచించారు. రైతులకు యూరియా కొరతలేదని సంబంధిత రైతు సేవా కేంద్రాలలో పొందాలని కోరారు. అనంతరం కోసువారిపల్లె ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రుల పరిశుభ్రత, డాక్టర్లు, సిబ్బంది పనితీరు రోగులను అడిగి తెలుసుకుని ఆసుపత్రి నిర్వహణ చాలా బాగుందని ప్రశంసిస్తూ ఈ ఆసుపత్రి ఆదర్శవంతంగా నిలిచినట్లు చెప్పారు. ఆయన వెంట ఏఏఓ లు, సచివాలయ, ఆసుపత్రి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## దూదేకుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తా

సిద్ధవటం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



ఏపీ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల సంక్షేమ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఏపీ నూర్ భాషా దూదేకుల వెల్ఫేర్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు అన్నారు. మండలం మాధవరం, 1 గ్రామంలో తన నివాసంలో గురువారం డాక్టర్ నాగూరు వీరభద్రుడు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో దూదేకుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సిద్ధవటం లోని ప్రధాన రహదారి రోడ్డు విస్తరణ పనులకు గ్రామ శివారులో ఉన్న ఫారెస్ట్ చెక్ పోస్ట్ తొలగింపు, మాచుపల్లి, పెన్నా నదిలో వంతెన నిర్మాణ పనులు కడపాయ పల్లె గ్రామంలో పెన్నా నది తీర ప్రాంతంలో రైతుల భూములు కోతకు గురైన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రొటెక్షన్ వాల్ నిర్మించుటకు రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు నేతృత్వంలో సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెరువ గురుదేవ్ హరి ప్రసాద్ మురళి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పురోభివృద్ధిలో తల్లిదండ్రులది ప్రధాన పాత్ర

కెవిపల్లి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

ఆదర్శ పాఠశాల కెవిపల్లి నందు 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ శీను నాయక్ మాట్లాడుతూ విద్యార్థి దశలో 10వ తరగతి చాలా ముఖ్యమైనదని, విద్యార్థులకు ఇంటిదగ్గర సెల్లఫోన్సు,టి.వి లకు దూరంగా ఉంచాలని, సాయంత్రం, ఉదయం వేళల్లో శ్రద్ధగా చదివించాలని కోరారు. తరువాత్స1 మార్కుల గురించి ఉపాధ్యాయులు వివరించారు.ఈ సమావేశంలో చైర్మన్ రెడ్డి బాషా, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ చెన్నూరి బాలాజీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## నేటి యువతకు స్వామి వివేకానంద ఓ స్ఫూర్తి

మదనపల్లె, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :



పూలమాలలు వేస్తున్న దృశ్యం

నేటి యువతకు స్వామి వివేకానంద ఓ స్ఫూర్తిదాయకమని బిజెపి నాయకులు పులి నరంద్రకుమార్‌రెడ్డి, బండి ఆనంద్, పట్టణ అధ్యక్షులు భగవాన్ లు తెలిపారు. గురువారం పట్టణంలోని సొసైటి కాలనీలోని వివేకానంద పార్కు వద్ద వివేకానంద విగ్రహానికి బిజెవైఎం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 132 సంవత్సరాల క్రితం వివేకానందుడు సెప్టెంబర్ 11న అమెరికాలోని సికాగాలో ప్రపంచ మత మహాసభల్లో స్వామి వివేకానంద ప్రసంగం సిస్టర్స్ అండ్ బ్రదర్స్ ఆఫ్ అమెరికా అనే మార్పు ప్రపంచాన్ని కట్టి పడేశాయన్నారు. ఆయన ఇచ్చిన సార్వత్రిక సోదరభావం, మత సామరస్యం, శాంతి సందేశం ఈరోజుకు కూడా మనకు ప్రేరణగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్‌విల్ కంప్యూటర్స్ అజయ్, కిరణ్‌కుమార్, ప్రేమచంద్, శ్రీకాంత్, గోకుల్, వెంకటేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ సూపర్‌సిక్స్-సూపర్‌హిట్

### పార్లమెంటరీ నేత ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్‌సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ నేత ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. గురువారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలు విపక్షాలకు నిద్రలేకుండా చేస్తున్నాయన్నారు. ఎన్నికల మ్యానిఫేస్టులో ఇచ్చిన హామీలు ఏడాదిలోపు అమలు చేసి కూటమి ప్రభుత్వం ప్రజలతో కలసి సంబరాలు జరుపుకుంటే చూడలేని విపక్షనేతలు గగ్గోలు పెడుతున్నారన్నారు. అనంతపురంలో జరిగిన సభపై వైకాపా నాయకులు విమర్శలు చేయడం సభబు కదన్నారు. వైసిపి పాలనలో ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా భయభ్రాంతులతో బతికారన్నారు. సూపర్ సిక్స్ పథకాలే కాకుండా అమరావతి, పోలవరం నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా ప్రభుత్వం ముందుకెలుతోందన్నారు. హంద్రీ-నీవా జలాలతో రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైకాపా నాయకులు లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. పిల్లి శాపనార్థలకు ఉట్టి తెగదని ఆయన ఉద్ఘాటించారు. ఈకార్యక్రమంలో నాయకులు నాదేళ్ళ రామచంద్రనాయుడు, రెడ్డప్ప, రమణ, బద్దెల రాజన్న, గోవర్థన్ తదితరులు పాల్గొన్నారు.

## కోళ్లపారంను పరిశీలించిన తహశీల్దార్



కోళ్ళఫారంను పరిశీలిస్తున్న అధికారులు

నిమ్మనపల్లె, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :

మండలంలోని రెడ్డివారిపల్లె గ్రామం పిట్టావాండ్లపల్లె సమీపాన ఉన్న ఎంపిపి పాఠశాల పక్కన ఈగలు అధికమై, పారిశుద్ధ్యం లోపంతో తిండితినలేకపోతున్నామని విద్యార్థులు, పలువురు గ్రామస్థులు పిర్యాదు చేసిన విషయం విధితమే. ఈగలు బాబోయ్ ఈగలు ఎలా తినాలి అన్నం అన్న శీర్షిక ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ వార్తకు స్పందించిన తహశీల్దార్, ఎంపిడిఓ, విఆర్ఓలు కోళ్ళపారంను గురువారం సందర్శించి అక్కడ ఉన్న పారిశుద్ధ్యంపై పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కోళ్ళఫారం వద్ద పారిశుద్ధ్యం లోపించడంతో అధికంగా ఈగలు, దోమలు వస్తున్నాయని దీంతో విద్యార్థులకు అసౌకర్యంగా ఉందన్నారు. దీంతో అనంతరం కోళ్ళపారం యజమానికి గ్రామపంచాయితీ సెక్రటరీ నోటీసు అందజేసి మూడురోజుల్లో శాటినేషన్ చేసుకోవాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. కోళ్ళపారంను స్కూల్ పక్కనే ఉంచకుండా వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నాలు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెల్త్ సూపర్‌వైజర్ మృతి

పెండ్లిమర్రి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

మండలంలోని పీహెచ్‌సీలో హెల్త్ సూపర్‌వైజర్‌గా సుబ్రమణ్యం పని చేస్తున్నాడు. రాత్రి గుండె నొప్పి రావడంతో హుటాహుటిన ఓ ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మేరకు మృతదేహాన్ని కడప ఆర్టీసీ కాలనీలోని ఆయన స్వగృహానికి తరలించారు. పెండ్లిమర్రి డా.ప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి ఆయన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ఆడపిల్లలను రక్షిద్దాం..ఆడపిల్లలను చదివిద్దాం

### - డిప్యూటీ హెచ్‌ఈవో మహ్మద్ రఫీ



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కలికిరి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

ఆడపిల్లలను రక్షిద్దాం-ఆడపిల్లలను చదివిద్దాం (బేటీ బచావో-బేటీ పడావో) అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహ్మద్ రఫీ అన్నారు. మిషన్ శక్తి సంకల్ప కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు విద్యార్థులకు ప్రిన్సిపల్ సోమశేఖర్ అధ్యక్షతన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లల (0-6) లింగ నిష్పత్తి మన జిల్లాలో 916 మంది అనగా వెయ్యి మంది బాలురకు 916 మంది బాలికలు ఉన్నారన్నారు. లింగ వివక్షత వల్లనే ఇలా జరుగుతుందన్నారు. అందుకే గర్భస్త పిండ లింగ నిర్ధారణ చట్టం 1994(పీసీపీఎన్‌డీటీ) అమలులోకి వచ్చిందన్నారు. దీని ప్రకారం పుట్టబోయే బిడ్డ ఆడ లేక మగ అని తెలుసుకోవడం చట్ట రిత్య నేరమని ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్కానింగ్ అనే ప్రక్రియ గర్భంలో ఉన్న శిశువు యొక్క పరిస్థితి తెలుసుకోవడానికి తప్ప లింగం తెలుసుకోవడానికి కాదన్నారు. యుక్త వయసులోని అమ్మాయిలు రక్తహీనతకు గురికాకుండా ఉండేందుకు రోజూ మధ్యాహ్నం భోజనంతో పాటు బెల్లం చెక్కి, కోడిగుడ్డు ఇస్తూ రాగి జావ కూడా ఇస్తున్నారని మరియు ప్రతీ గురువారం భోజనం అనంతరం ఐరెన్ ఫోలిక్ ఆసిడ్ మాత్ర కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి మరియు టోల్‌ఫ్రీ నంబర్లు 108, 104, 1098, 181, 112, 100 మరియు తెలీమానస్ 14416 నెంబరుకు ఫోన్ చేసి మానసిక ఆరోగ్యం గురించి సలహాలు పొందవచ్చన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహం చేయరాదని ఈ చట్టాన్ని అతిక్రమించి పెళ్లిళ్లు చేస్తే చట్టం ప్రకారం శిక్షార్హులు అన్నారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేయడం, ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సోమశేఖర్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహ్మద్ రఫీ, ఏఎన్ఎంలు ఉష, రమాదేవి, ఆశాకార్యకర్త రెడ్డమ్మ, అధ్యాపకులు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రత పాటించండి

బద్వేల్ అర్బన్, సెప్టెంబర్ 11 ,ప్రభాతవార్త

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య పేర్కొన్నారు. గురువారం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిరువెంగలపురం నందు మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై మరియు మాతృ శిశు సంరక్షణ పైన ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా బి. వెంగయ్య మాట్లాడుతూ కొంతకాలంగా వర్షాలు పడటం వల్ల మన ఇంటి చుట్టుపక్కల గుంతల యందునీళ్లు నిలువ ఉండి,నీళ్లు నిలువున్నటువంటి ఇంటి పరిసరాలలో దోమలు గుడ్లు పెట్టి, లార్వాగా అభివృద్ధి చెంది దోమలుగా పెరిగి రాత్రి సమయంలో మన యొక్క రక్తాన్ని పిలిచి డెంగు,మలేరియా, చికెన్ గున్యా జ్వరాలు వ్యాప్తి చెందునని కాబట్టి జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉన్నట్లయితే వెంటనే గ్రామంలో ఉన్నటువంటి హెల్త్ క్లినిక్ కు అక్కడ నుండి ప్రైమరీ హెల్త్ సెంటర్స్ కు వచ్చి వైద్యం చేయించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు. దోమల అభివృద్ధి చెందకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండి పాత కుండలు, టైర్లు, రోళ్లు మొదలగు, అదేవిధంగా ఇంట్లో వాడినటువంటి కూలర్లు రిఫ్రిజిరేటర్స్ మొదలకు వాటిలో నీటి నిలువ ఉండకుండా చూసుకొని దోమ కాటుకు గురి కాకుండా దోమతెరలు వాడుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా



ఉన్నదని తెలిపారు. ఆనంతరము ప్రతి ఇంటి యందు ఫీవర్ సర్వే లార్వా సర్వే పరిసరాల పరిశుభ్రతను పర్యవేక్షించి, గర్భిణీ స్త్రీలను బాలింతల సంరక్షణ ఆసుపత్రుల యొక్క కాన్పుల ప్రాముఖ్యతను గురించి 108,చంద్రన్న చికిత్స వైద్య సేవలను గురించి ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ సచివాలయం పంచాయతీ కార్యదర్శి గ్రామం నందు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వి జనార్ధన రావు, పంచాయతీ కార్యదర్శి ప్రసన్న, ఏఎన్ఎం వాణిశ్రీ, ఆశా కార్యకర్త కామాక్షి మరియు ప్రజలు పాల్గొనారు.

# పూజ, స్తోత్రము, అర్చనల కన్నా ఉత్తమమైన ఆధ్యాత్మిక మార్గం ధ్యానం





గోపవరం. సెప్టెంబర్.11. ప్రభాతవార్త.

గత 5 రోజుల నుండి రామకృష్ణ సేవా సమితి, బద్వేల్ ఆధ్వర్యంలో శ్రీ రాచపూడి నాగభూషణం ఫంక్షన్ హాల్ నందు భగవద్గీత సప్తాహ ప్రవచనం అద్భుతంగా జరుగుతున్నది. అందులో భాగంగా ఐదో రోజు స్వామి తురియానంద సరస్వతి వారు ధ్యానం యొక్క ఫలితాల గురించి భగవద్గీతలో చెప్పిన గొప్ప విషయాలను హాజరైన భక్తులకు ఉపదేశించారు. ఆధ్యాత్మిక సాధనలో ప్రాథమిక స్థాయిలో ఉన్నవారికి పూజా, స్తోత్రము, అర్చనలు ఇవన్నీ సాధనంగా ఉంటాయి .ఇవన్నీ ఆధ్యాత్మిక సాధనలో తొలిమెట్టు. కానీ మానవుడు ఇక్కడనే ఆగిపోతున్నాడు. ఆధ్యాత్మిక సాధనను మరింత బలంగా ముందుకు తీసుకుని పోవాలంటే తర్వాత మెట్టు జపం. జపం ద్వారా వాక్కును మనసును కలుపుతాం. జపమును చేసేటప్పుడు మనసును ఏకాగ్రతగా ఉంచాలి. ఇంద్రియాలు నియంత్రణలో ఉంచాలి. జప సాధనలో మానసికమైన జపం చాలా గొప్పదైనది. ఇలా జపసాధనను చేసుకుంటూ పోయిన తర్వాత మరింత అద్భుతమైన సాధనా మార్గం ధ్యానం అబ్బుతుంది. శరీరంతో పనిచేసే శ్రమ విలువ కన్నా మనసుతో చేసే శ్రమకు అధిక విలువ లభిస్తుంది .అలాగే శరీరముతో ,బయట ఇంద్రియాలతో చేసే పూజల కన్నా మనసుతో భగవంతుని ధ్యానం చేయడం అతి గొప్ప విలువైనదని స్వామి చిన్మయానంద వారు సెలవిచ్చారు అని చెప్పారు. ధ్యానం అనేది ఆధ్యాత్మిక సాధనలో అతి ఉత్కృష్టమైన సాధన అని సెలవిచ్చారు. మానవునికి భగవంతుడు ఆత్మ సాక్షాత్కారం కొరకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాడు, కానీ మానవుడు అనే వాడు తన మనసును, శరీరాన్ని దాని కొరకు సిద్ధం చేసినప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుంది. శ్రీకృష్ణుని దగ్గర అనగా భగవంతుని దగ్గర నిరంతరముగా ఉండే వేణువు గొప్పతనం ఏమంటే తనలో ఏమీ లేక ఖాళీగా ఉండడం. అలాగే మనుషులు తమలో ఎటువంటి ఆలోచనలు, కల్మషాలు లేకుంటే వేణువు లాగా భగవంతుని కి అతి దగ్గర్లో ఉంటామని గురువుగారు సెలవిచ్చారు. ధ్యానం చేసేవాడు, ధ్యానించే వస్తువు ఇద్దరూ ఒక్కటైనప్పుడు ధ్యానము మాత్రమే ఉంటుంది. దానినే ఆత్మసాక్షాత్కారము అని అంటారు. ఆత్మతో సంధానం అవుతూ ఆత్మలో కలిసిపోవడమే ధ్యానం యొక్క అసలైన ఫలితం. రామకృష్ణ పరమహంస తన శిష్యులతో ధ్యానము గురించి ఒక గొప్ప ఉపమానాన్ని బోధించారు. ఒక ఉప్పు బొమ్మ సముద్రం లోతు కనుగొనడానికి సముద్రంలోకి దూకింది. చివరికి ఆ ఉప్పు బొమ్మ సముద్రంలో కలిసిపోయి తను సముద్రం మాదిరిగా మారిపోయింది. అలాగే ధ్యానం చేసే వ్యక్తి పూర్తిగా లీనమైనప్పుడు అతను కూడా భగవంతునిలో లీనమై పూర్తిగా భగవంతునితో కలిసి పోతాడు. భగవంతునితో సమానం అయిపోతాడు. ధ్యానఫలితాలు ఎంతో గొప్పగా ఉంటాయని స్వామి వారు సెలవిచ్చారు. కాలపరిమితితో సంబంధం లేకుండా, స్థాన పరిమితితో సంబంధం లేకుండా అనంతమైన ఆనందం కావాలంటే అది వస్తువుల వల్ల, మనుషుల వల్ల సాధ్యం కాదు .ఒక పరమాత్మ వల్ల మాత్రమే సాధ్యమైతుందని స్వామీజీ వారు సెలవిచ్చారు. కావున ధ్యానానికి ప్రతి ఒక్కరూ తమ శరీరాన్ని, మనసును సిద్ధం చేసుకోవాలని, ప్రయత్నం చేస్తూ పోతే చివరికి ఏదో ఒక రోజు దాని యొక్క ఫలితాన్ని మనము పొందవచ్చు అని స్వామివారు బోధించారు. భగవద్గీత సప్తాహ ప్రవచన కార్యక్రమంలో ఐదో రోజున దాదాపు 300 మంది భక్తులు భగవద్గీత రహస్యాలు తెలుసుకోవడానికి హాజరైనారు. ప్రవచనానంతరం ప్రసాద వితరణ జరిగినది. చివరి రెండు రోజులలో మానవుని నిత్యజీవిత ప్రవర్తనానియమాలను భగవద్గీత తెలుపుతుందని, ప్రతి ఒక్కరూ హాజరు కావాలని నిర్వాహకులైన రామకృష్ణ సేవా సమితి కార్యవర్గ సభ్యులు కోరినారు.

# ప్రకృతి వ్యవసాయం లాభదాయకం



రాయచోటి; సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

పకృతి వ్యవసాయం లాభదాయకమని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి. వెంకట్ మోహన్ పేర్కొన్నారు. గురువారం రాయచోటి మండలం గొల్ల ముదివేడు ఎండపల్లి గ్రామాలలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ అనుసంధాన పంట సాగు చేయడం ద్వారా భూసారం మెరుగుపడుతుందని, జీవవైవిధ్యం పెరుగుతుందని, అలాగే ప్రధాన పంట నష్టపోయిన సందర్భాల్లో రైతులకు ఆదాయ నష్టం తగ్గుతుందని వివరించారు. అనంతరం బీజామృతం వినియోగంపై ప్రదర్శన నిర్వహించి, విత్తన శుద్ధి చేయడం వల్ల మొలక శాతం పెరుగుతుందని, విత్తనాల ద్వారా వచ్చే తెగుళ్లు మరియు వ్యాధులను అరికట్టవచ్చని, నారు ఆరోగ్యంగా పెరుగుతాయని తెలిపారు. అలాగే పీఎండీఎస్ (నవధాన్యాల సాగు) పద్ధతి ప్రాముఖ్యతను వివరించి, దీని ద్వారా నేలలో నీటి నిల్వ సామర్థం పెరుగుతుందని, అదనపు ఆదాయం లభిస్తుందని, జీవవైవిధ్యం పెరుగుతుందని, కార్బన్ శాతం పెరిగి రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని, పంటల్లో కలుపు తగ్గి చీడపీడలు మరియు తెగుళ్లను తట్టుకునే శక్తి పెరుగుతుందని, వాతావరణ మార్పులకు కూడా ప్రతిఘటించే సామర్థం పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిప స్వాతమ్మ రైతులు పకృతి వ్యవ సాయం అవలంబించడం ద్వారా అనేక లాభాలు పొందవచ్చని సూచించగా, జేడిప శివ నారాయణ కూడా రైతులు తప్పనిసరిగా పకృతి వ్యవ సాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# క్వాంటమ్‌వ్యాలీ సెమి ఫైనల్‌లో ఆదిత్య విద్యార్థులు



అభినందిస్తున్న దృశ్యం

మదనపల్లె, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :

తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నందు రెండు రోజుల క్రితం అమరావతి క్వాంటమ్‌వ్యాలీ హాకథాన్(ఏక్యూవిహెచ్) 2025 సెమి ఫైనల్స్ లో ఆదిత్య ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం బిటెక్ చదువుతున్న విద్యార్థుల్లో ఒక టీమ్ ఏక్యూవిహెచ్ 915 విభాగంలో రన్నర్స్‌గా ఎంపికై రూ. 5వేలు బహుమతి పొందారు. ఇందులో పాల్గొన్న 11మంది విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఆర్.రామ్మోహన్‌రెడ్డి, ఎం.నాగమల్లారెడ్డిలు అభినందించారు. అదే విధంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాముడు, ఎస్‌పిటిసి డాక్టర్ పి.గంగాదర్‌రెడ్డి, హెచ్‌ఓడిలు సుమలత, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రకృతి వ్యవసాయం లాభదాయకం



గాలివీడు, సెప్టెంబర్ 11(ప్రభాతవార్త):

గాలివీడు మండలం అరవీడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బి.వెంకటమోహన్ వేణు పీఎండీఎస్ పోలాని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎండీఎస్ సాగు చేయడం ద్వారా భూసారం మెరుగుపడుతుందని, జీవవైవిధ్యం పెరుగుతుందని, అలాగే పీఎండీఎస్ (నవధాన్యాల సాగు) పద్ధతి ప్రాముఖ్యతను వివరించి, నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, అదనపు ఆదాయం లభిస్తుందని, జీవవైవిధ్యం పెరుగుతుందని, కార్బన్ శాతం పెరిగి రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని, పంటల్లో కలుపు తగ్గి చీడపీడలు మరియు తెగుళ్లను తట్టుకునే శక్తి పెరుగుతుందని, వాతావరణ మార్పులకు కూడా ప్రతిఘటించే సామర్థ్యం పెరుగుతుందని తెలియజేశారు. ఈ రైతులు ప్రకృతి వ్యవసాయం అవలంబించడం ద్వారా అనేక లాబాలు పొందవచ్చని సూచించగా, జేడీప శివనారాయణ కూడా రైతులు తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఫెడరేషన్ క్రీడలు



పెద్దమండెం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని పాఠశాలల్లోని విద్యార్థులకు అండర్ 14 అండ్ 17 మండల స్థాయి క్రీడలు గురువారం స్థానిక ఆదర్శ పాఠశాలలో ప్రారంభం చేసినట్లు ఎంఈఓ మనోహర్ రామకృష్ణారావు తెలిపారు మండలంలో రెండు రోజులపాటు ఈ క్రీడలో నిర్వహించడం జరుగుతుందన్నారు అందులో భాగంగా గురువారం వాలీబాల్‌లో కల్చర్ హ స్కూల్, కోకో కబడ్డీ లలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు బాలికల కబడిలో గుర్రమాండ్లపల్లి పాఠశాల విద్యార్థులు గెలుపొందినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు క్రీడల్లో ఏ స్థాయిలో రాణిస్తారు వారికి ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందన్నారు ఆసక్తి కలవారు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామాంజనేయులు నాయక్ వ్యాయామ ఉపాధ్యాయులు గౌస్ ముబారక్ వసుంధర విజయ్ కుమార్ ఉపాధ్యాయులు నాగాంజనేయులు దొరస్వామి నాయక్ ఆర్ మోహన్ పాల్గొన్నారు

# వైభవంగా గణనాథుని గ్రామోత్సవం



పెనగలూరు సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని ఇండ్లూరు గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవాలయంలో బుధవారం రాత్రి సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయకుని గ్రామోత్సవం వైభవంగా జరిగింది ఈ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగే సమయాలలో భక్తులలో దైవం పై భక్తి ఆధ్యాత్మిక చింతన ఏర్పడేందుకు గ్రామంలో ప్రాచీన కళపై ఆసక్తి ఉన్న మహిళలు బాలికలు నల్ల పురెడ్డిపల్లికి చెందిన బొడ్డు రామకృష్ణయ్య అనే పండరి భజన గురువు ఆధ్వర్యంలో రెండు నెలలపాటు కోలాటంలో శిక్షణ పొందారు. కోలాటం ప్రదర్శనలో శిక్షణ పొందిన ఇళ్లూరు మహిళలు బాలికలు పల్లకి ముందు డీజే భక్తి పాటలకు కోలాటం ప్రదర్శిస్తూ మూడుసార్లు మాడవీధులలో అద్భుతమైన ప్రదర్శన గావించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వాకాటి నరసింహారెడ్డి, వేటూరి మధుసూదన రెడ్డి, దేపూరు రాజశేఖర్ రెడ్డి, పాలిపి వెంగళ్రెడ్డి, బచ్చల రమణారెడ్డి మురగచారి తదితరులు ఉన్నారు.

# క్రీడలతోనే మానసికోల్లాసం

వాల్మీకిపురం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :

క్రీడలతోనే యువతకు శారీరక, మానసిక ఉల్లాసం వస్తుందని ఎంపీడీవో మనోహర్ రాజు, స్కూల్స్ సెక్రటరీ నాగరాజులు అన్నారు. గురువారం మండలంలోని కొత్తమంచూరు ప్రభుత్వ జడ్పీ ఉన్నతపాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలూ అవసరమన్నారు. విద్యతో పాటు క్రీడల్లో సైతం రాణిస్తే యువతకు ఉత్తమ భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎంతో మంది యువత క్రీడాకోటాలో ప్రభుత్వ కొలువులు సాధించారన్నారు. అనంతరం వాల్మీకిపురం స్వతంత్ర భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపరులను అలరించాయి ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ హరినాథ్, పీడీ రెడ్డివరప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

# ఎరువుల కొరత లేకుండా చూడడమే కూటమి లక్ష్యం



యూరియా పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారులు

పీలేరు సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు మండలం ముదుపుల వేముల గ్రామం ఇంచార్జ్ పల్లవోలు హేమ చంద్రారెడ్డి పిలుపుమేరకు రైతులకు తగ్గట్టు రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేశారు. ఎరువుల కోసం రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఎటువంటి అవకతవకలు లేకుండా రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. యూరియా కొరత అంటూ నమ్మబలికే వదంతుల్ని సృష్టిస్తున్నారని తమ గ్రామ సమీపంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో భూమి పాసుబుక్ ఆధారంగా యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం చేసే రైతులకు ఎరువులు కొరత లేకుండా అవసరాలకు తగ్గట్టు పంపిణీ చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వ్యవసాయ అధికారులు బిసి నాయకులు అప్పస్వామి రైతులు పాల్గొన్నారు.

# హెచ్ఐవిపై అవగాహన కార్యక్రమం

పులివెందుల, సెప్టెంబరు 11, ప్రభాత వార్త:

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ , కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలోఇంటెన్సిఫైడ్ ఐ. ఈ. సి. క్యాంపెన్ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై, సుఖవ్యాధులు , క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదకద్రవ్యాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి,ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, చెడు వ్యసనాలు డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల అలవాటుకు నో చెప్పండి. ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏ.ఆర్.టి మందులు, ఏపీశాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 150 మంది హై స్కూల్ స్టూడెంట్స్ , ప్రిసిపల్ సుదర్శన్ రెడ్డి ప్రాజెక్ట్ మేనేజర్ వల్లి,ఔట్ రీచ్ వర్కర్ లు పుష్ప రాజు, మేరీ, అనురాధ, ఐసీటీసీ కౌన్సిలర్ వెంకట సుబ్బయ్య మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన కళా ఉత్సవ్ పోటీలు



రాయచోటి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

విద్యార్థుల్లోని కళాత్మక ప్రతిభను వెలికి తీసేందుకు ఉద్దేశించిన కళా ఉత్సవ్ 2025 జిల్లా స్థాయి పోటీలు గురువారం ఉదయం రాయచోటి లోని డైట్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం ప్రారంభించారు. విద్యార్థులలో సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలను పెంపొందించడం, కళల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించేందుకు విద్యార్థులకు వేదికను అందించడం, ప్రాంతీయ స్థాయిలో కళలను ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో కళా ఉత్సవ్ 2025 జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. గాత్ర, వాద్య సంగీతం, నృత్యం, నాటకం, దృశ్యకళలు, కథాకథనం పోటీల్లో 47 పాఠశాలల నుంచి 146 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆద్యంతం ఉత్సాహంగా సాగిన ఈ పోటీల్లో విద్యార్థులు ప్రతి విభాగంలో పోటాపోటీగా తమ ప్రతిభను ప్రదర్శించారు. కళా ఉత్సవ్ నందు విద్యార్థులకు కళా నైపుణ్యాలకు సంబంధించి ఆరు విభాగాలలో 12 అంశాల నందు రెండు రోజులపాటు పోటీలు నిర్వహిస్తున్నామని ప్రతి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన వారిని జిల్లాస్థాయి కళా ఉత్సవ్ విజేతలుగా ప్రకటిస్తామని కళా ఉత్సవ్ జిల్లా నోడల్ అధికారి మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం న్యాయ నిర్ణేతగా కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం గ్రహీత ప్రముఖ రచయిత డాక్టర్ వేంపల్లి గంగాధర్ వ్యవహరించడం విశేషం. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ , డిసిఇబి సెక్రెటరీ నాగమునిరెడ్డి, కళాకారులు స్వతంత్ర బాబు, డైట్ అధ్యాపకులు, చాత్రోపాధ్యాయులు, ఉమ్మడి వైయస్సార్ కడప జిల్లాలోని వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

## డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరం డిమాండ్



పులివెందుల, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డీఎస్సీ 2003 ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫోరం నాయకులు డిమాండు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యా య ఫోరం పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 అనుసరించి 2003 డీఎస్సి ఉపాధ్యాయులకు(7361 మంది),పోలీసులు(1821), గ్రూప్ 1 గ్రూప్ 2 ఉద్యోగులకు (1800) పాత పెన్షన్ సాధనకై మహా నిరసన కార్యక్రమంలో భాగంగా పులివెందుల తాలూకా కేంద్రం నందు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొని నల్ల బ్యాడ్జిలు ధరించి మహా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బండి నాగేశ్వరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన పెన్షన్ విధానం (సిపిఎస్) అమలు తేది 01.09.2004 కు ముందు నియామక నోటిఫికేషన్లు విడుదలై 01.09.2004 తదుపరి నియామకం జరిగి సిపిఎస్ విధానంలో కొనసాగుతున్న సుమారు 11000 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉపాధ్యాయ తాలూకా కేంద్రం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో పులివెందుల అధ్యక్షుడు జగన్నాథ రెడ్డి మరియు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు శివశంకర్ నంద్యాల శ్రీనివాసులురెడ్డి విజయ వర్ధన్ రెడ్డి పెద్దిరెడ్డి విశ్వనాథరెడ్డి రాఘవేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ పునరుద్ధరించాలి



బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరం, ఆంధ్రప్రదేశ్ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 అనుసరించి 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పెన్షన్ను పనులు ఇద్దరించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. పోలీసులు(1821), గ్రూప్ 1 గ్రూప్ 2 ఉద్యోగులకు పాత పెన్షన్ సాధనకై మహా నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం బద్వేల్ తాలూకా కేంద్రం నందు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొని నల్ల బ్యాడ్జిలు ధరించి మహా నిరసన కార్యక్రమం చేపట్టారు . 2003 డి ఎస్ సి ఫోరమ్ తరుపున . జయసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన పెన్షన్ విధానం అమలుకు ముందు నియామక నోటిఫికేషన్లు విడుదలై 01.09.2004 తదుపరి నియామకం జరిగి సిపిఎస్ విధానంలో కొనసాగుతున్న సుమారు 11000 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు. ఈ మేరకు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు నరసింహారెడ్డి మరియు ఎస్ టి యు రాష్ట్ర నాయకులు రమణారెడ్డి , రామ చంద్రారెడ్డి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, పి ఆర్ టి యు నాయకులు నసీంబాషా ఇతర సంఘ నాయకులు రవిశంకర్, చెన్నకృష్ణ పాల్గొన్నారు.

# సమస్యను తీరేంతవరకు అండగా ఉంటాం

పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబర్ 11ప్రభాతవార్త:

పోరుమామిళ్ల మండలం సంబంధించిన పోరుమామిళ్ళకు సంబంధించిన నాయి బ్రాహ్మణు లు గురువారం కటింగ్ షాపులు మూసివేసి నిరసన కార్యక్రమం చేపట్టిన సందర్భంగా వారికి మేము అండగా ఉంటామని వారితోపాటు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి సమస్యల పైన వారి సమస్యను తీరేంతవరకు అండగా ఉంటామని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ , నేషనల్ హ్యూమన్ రైట్స్, నాయకులు గంగన్న , ఫణి రావు, ముత్యాల ప్రసాద్ రావు, జి శ్రీనివాసులు న్యాయం జరిగేంత వరకు వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# యూరియాపై రైతులకు అవగాహన సదస్సు



సుండుపల్లె, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బాగంపల్లి, జి రెడ్డివారిపల్లి పంచాయతీలోని గ్రామాలలో గురువారం యూరియా పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు సోదరులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సహజ సిద్ధంగా దొరికేటు వంటి వేపాకు కానుగాకు, జిల్లేడు కొమ్ములు, వీటి అన్నింటిని కూడా భూమిలో కలియ దున్నేసి భూమి యొక్క సారవంతాన్ని పెంచుకోవచ్చు. అదేవిధంగా భూమిలో పోషకాలను కూడా సమతుల్యం పరుచుకోవచ్చు. యూరియా అధికంగా వాడడం వల్ల భూసారం క్రమంగా తగ్గిపోయి, భూగర్భ జలాలు, నీటి వాగులు కలుషితం అవుతాయని, పంటలకు చీడ పీడలు ఉధృతి అధికంగా ఉంటాయని రైతులకు వివరించారు.రైతులు మనకు అందుబాటులో ఉండే జీవన ఎరువులు గాని, పచ్చ రొట్టె ఎరువులు గాని, సేంద్రియ ఎరువులు గాని ఉపయోగించుకుని పంటలలో మెరుగైన అధిక దిగుబడులు సాధించుకోవాలని రైతులకు సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మెహబూబ్ చాంద్, మండల అభివృద్ధి అధికారి సుధాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, మెహబూబ్ భాష, ఏపీ సిఎన్ ఎఫ్ సిబ్బంది, ఆర్ఎస్కే సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభ కార్యవర్గంపై స్టేటస్ కో ఉత్తర్వులు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభ కార్యవర్గంపై న్యాయస్థానం స్టేటస్కో ఉత్తర్వులు ఇచ్చినట్లు న్యాయవాది నాగ రాజేష్ తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య సభ 2025 28 సంవత్సరం నూతన కార్యవర్గ ఎన్నికకు సంబంధించి అవకతవకలు జరిగాయని, జిల్లా కోర్టుకు వెళ్లామని తెలిపారు. ఈ మేరకు నూతన కార్యవర్గం ఎక్కడా అధికారికంగా ప్రకటించుకోరాదని తీర్పు చెప్పిందన్నారు. అలాగే 24 వర్గాలలో ఏ వర్గంలోనూ కొత్త సభ్యులను, ఓటర్లను చేర్చరాదన్నారు. ఆడిటర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, న్యాయవాదుల వర్గంలో ఫేక్ ఓటర్లు వున్నారని కోర్టు దృష్టికి తేవడంతో ఆ వర్గానికి సంబంధించిన సభ్యుల నుంచి ఎటువంటి రుసుము వసూలు చేయరాదని కోర్టు స్పష్టం చేసిందని వివరించారు.